# I. ప్రాథమిక అధ్యాయం

## తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు

**ప్ర I.1 కొత్త బిల్లులో సెక్షన్ 2కు సంబంధించిన ‘నిర్వచనాల ను ఎలా సరళీకరించారు?**

**జవాబు:** దిగువన పేర్కొన్న విధంగా సరళీకరించారు:

**i.** అర్థంలో ఎలాంటి మార్పు లేకుండా సాధ్యమైన చోట భాషను సరళీకృతం చేశారు.

**ii.** అన్ని నిర్వచనాలను అక్షర క్రమంలో పొందుపరిచారు.

**iii.** ఆదాయపు పన్ను చట్టం-1961లో అనేక చోట్ల ఒకే విధంగా నిర్వచించిన నిబంధనలు అన్నింటికి ఇప్పుడు సెక్షన్ 2 లో చోటు కల్పించారు. ఉదాహరణకు, 1961 చట్టంలో ఆరు చోట్ల కనిపించే 'సీనియర్ సిటిజన్' నిర్వచనాన్ని ఇప్పుడు సెక్షన్ 2లో చేర్చారు.

**ప్ర I.2 ‘పన్ను సంవత్సరం’ అంటే ఏమిటి.. దేని స్థానంలో దీన్ని ప్రవేశపెట్టారు? అసలు ఇలా చేయాల్సిన అవసరం ఏమిటి… ‘పన్ను సంవత్సరం’ స్థానంలో ‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని ఎందుకు ఉపయోగించలేదు?**

**జవాబు:** ‘పన్ను సంవత్సరం’ అంటే- ఒక ఆర్థిక సంవత్సరంలోని 12 నెలల కాలం. ఆదాయపు పన్ను చట్టం-1961లోని ‘మునుపటి సంవత్సరం’ స్థానంలో ‘పన్ను సంవత్సరం’ అనే పదాన్ని ప్రవేశపెట్టారు. దీంతోపాటు ఆదాయపు పన్ను బిల్లులో ‘మదింపు సంవత్సరం’ అనే పద ప్రయోగం నిలిపివేసిన కారణంగా పన్ను రేటు లేదా రేట్లకు సంబంధించి ఇకపై ‘పన్ను సంవత్సరం’ అనే పదాన్ని కూడా ఉపయోగిస్తారు. అంతేగాక ‘పన్ను సంవత్సరం’లో ఆదాయం లేదా మొత్తం ఆదాయానికి సంబంధించిన మదింపు ఏదైనా చేపట్టే వీలుంది.

‘మునుపటి సంవత్సరం’, ‘మదింపు సంవత్సరం’ అనే పదాలు రెండు వేర్వేరు ఆర్థిక సంవత్సరాలను సూచించేవి కావడంతో వాటి వినియోగం వల్ల పన్ను చెల్లింపుదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ‘గత సంవత్సరం’ అనే పదానికి ఆర్థిక సంవత్సరం లేదా ఆర్థిక సంవత్సరంలో కొంత భాగంతో సమ ప్రాధాన్యం ఇచ్చిన దృష్ట్యా ఇకపై రెండు పదాలను వాడటం కుదరదు. సాధారణంగా ఆదాయపు పన్ను చట్టంలోని ‘పన్ను సంవత్సరం’ అనే పదాన్ని పోల్చదగిన పన్ను అధికార పరిధిలో ఉపయోగిస్తారు.

కొన్ని సందర్భాల్లో ‘పన్ను సంవత్సరం’ అనేది ఆర్థిక సంవత్సరంకన్నా తక్కువ కాలానికి పరిమితం కావచ్చు. కాబట్టి- ‘గత సంవత్సరం, ‘మదింపు సంవత్సరం’ అనే పదాలను తొలగించే సందర్భంగా ‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని ఉపయోగించలేదు. అయితే, పన్ను చట్టం అమలులో భాగంగా పన్ను అధికారులు, ఇతరత్రా అధికారులు అనేక చర్యలు చేపడుతుంటారు. ఇవన్నీ రిటర్నుల దాఖలు వ్యవధి, వాటిని సరిదిద్దడం వంటి అంశాలకు సంబంధించినవి. కాబట్టి ఆయా సందర్భాల్లో

‘ఆర్థిక సంవత్సరాన్ని’ ప్రస్తావించాల్సిన అవసరం ఉంటుంది. అలాంటపుడు ‘ఆర్థిక సంవత్సరం’ ద్వారా సూచించే కాల వ్యవధికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. అందుకే, ‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని ప్రత్యేకంగా వాడాల్సి వస్తుంది.

**ప్ర I.3 కొత్త బిల్లులో ‘ఆర్థిక సంవత్సరం’ అంటే ఏమిటో నిర్వచించారా? ‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని కొత్త బిల్లులో ఉపయోగించారా? అది ‘పన్ను సంవత్సరం’ లాంటిదే అయితే బిల్లులో ఎందుకు ఉపయోగించారు?**

**జవాబు:** ఆదాయపు పన్ను బిల్లులో ‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని నిర్వచించలేదు. ఆదాయపు పన్ను చట్టం -1961లోనూ నిర్వచించలేదు. జనరల్ క్లాజెస్ చట్టం, 1987లోని సెక్షన్ 3(21)లో ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే సంవత్సరంగా నిర్వచించారు.

‘ఆర్థిక సంవత్సరం’ అనే పదాన్ని ఆదాయపు పన్ను బిల్లులో ఉపయోగించారు. ఉదాహరణకు బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 21(5)లో స్టాక్ - ఇన్ -ట్రేడ్‌గా ఉన్న భవనం పూర్తయినట్లుగా సంబంధిత అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రంలో ఆర్థిక సంవత్సరాన్ని ప్రస్తావించారు. అలాంటి సందర్భాల్లో 'పన్ను సంవత్సరం' పదానికి బదులుగా ఆర్థిక సంవత్సరం అనే పదాన్ని ఉపయోగించడమే సమంజసంగా ఉంటుంది.

**ప్ర I.4 ‘ఆర్థిక సంవత్సరం’ కంటే ‘పన్ను సంవత్సరం’ కాల వ్యవధి తక్కువ ఉండొచ్చా?**

**జవాబు:** అవును, ఏదైనా ఆర్థిక సంవత్సరంలో కొత్తగా వ్యాపారాన్ని లేదా కొత్త ఆదాయ మార్గాన్ని ప్రారంభించినప్పుడు ఇలా జరగొచ్చు. ఇలాంటి సందర్భాల్లో వ్యాపారం ప్రారంభించిన లేదా నూతనంగా ఆదాయం మొదలైన తేదీ నుంచి పన్ను సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది ఆర్థిక సంవత్సరం చివరి రోజుతో ముగుస్తుంది.

**ప్ర I.5: ఏదైనా నిర్దిష్ట వ్యవధిలో ‘పన్ను సంవత్సరం’, ‘మదింపు సంవత్సరం’ మధ్య వైరుధ్యం ఉంటుందా? ఉదా. కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తే, కొత్త చట్టం పరిధిలోని 2026-27 ‘పన్ను సంవత్సరానికి’, ఆదాయపు పన్ను చట్టం-1961 పరిధిలోని 2026-27 ‘మదింపు సంవత్సరానికి’ వైరుధ్యం ఉంటుందా?**

**జవాబు:** ఉండదు… ఎందుకంటే:-

i. ఆదాయపు పన్ను చట్టం-1961 పరిధిలో 2026-27 ‘మదింపు సంవత్సరం’ అంటే ‘మునుపటి సంవత్సర’మైన 2025-26లో పన్ను చెల్లింపుదారు ఆదాయానికి సంబంధించిందే తప్ప 2026-27 ‘ఆర్థిక సంవత్సర’ ఆదాయంతో ముడిపడినది కాదు;

ii. కొత్త చట్టం పరిధిలో 2026-27 'పన్ను సంవత్సరం' అంటే- 2026-27 'ఆర్థిక సంవత్సరం' లో పన్ను చెల్లింపుదారు ఆదాయానికి సంబంధించినది;

iii. ఆదాయపు పన్ను చట్టం-1961 నిబంధనల ప్రకారం 2026-27 'మదింపు సంవత్సరం' ప్రాతిపదికన పన్ను చెల్లింపుదారు మునుపటి సంవత్సరం (ఆర్థిక సంవత్సరం) 2025-26 ఆదాయంపై పన్ను అంచనా వేయబడుతుంది;

iv. కాగా, కొత్త చట్టం బిల్లు నిబంధనల ప్రకారం 'పన్ను సంవత్సరం' (ఆర్థిక సంవత్సరం) 2026-27లో పన్ను చెల్లింపుదారు ఆదాయంపై 2026-27 'పన్ను సంవత్సరం' ఆధారంగానే పన్ను అంచనా వేస్తారు.

**ప్ర I.6 ఛార్జింగ్ సెక్షన్ సారాంశంలో ఏమైనా మార్పులు ఉన్నాయా?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం 1961లో ఒక వ్యక్తి 'మునుపటి సంవత్సరం'లో ఆర్జించిన 'మొత్తం ఆదాయానికి' ఆదాయపు పన్ను విధిస్తారు(ఛార్జ్ చేస్తారు). అలాగే సెంట్రల్ యాక్ట్ లో సూచించిన రేటు లేదా రేట్ల ప్రకారం 'మదింపు సంవత్సరానికి' ఆదాయపు పన్ను విధిస్తారు. ఆదాయపు పన్ను బిల్లులో 'మునుపటి సంవత్సరం' బదులుగా 'పన్ను సంవత్సరం' అనే పదాన్ని ఉపయోగించారు. దీంతో 'మదింపు సంవత్సరం' అనే పదం వినియోగం రద్దవుతుంది. ఇప్పుడు, 'పన్ను సంవత్సరానికి' అనుగుణంగా మొత్తం ఆదాయం లెక్కిస్తారు. కాబట్టి ఆదాయపు పన్ను రేటు లేదా రేట్లు కూడా ఆ 'పన్ను సంవత్సరానికి' సంబంధించే ఉంటాయి.

**ప్ర I.7 ఛార్జింగ్ సెక్షన్ ను ఏ విధంగా సరళీకరించారు?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 4లో రెండు సబ్ సెక్షన్లు, ఒక నిబంధన ఉన్నాయి. ఈ సెక్షన్లో సుదీర్ఘ వాక్యాలను ఉపయోగించారు. ఆదాయపు పన్ను బిల్లులో ఐదు సబ్ సెక్షన్లు ఉన్నాయి. ఆదాయపు పన్ను విధింపు వివరాలను చిన్న, సరళమైన వ్యాక్యాల్లో వివరించారు.

**ప్ర I.8: డివిడెండ్లు అనేవి ఆర్థిక సంస్థలు, మదుపర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున 'ఫైనాన్స కంపెనీలు, 'ఫైనాన్స్ యూనిట్ల' విషయంలో బిల్లు ఏవైనా ప్రత్యేక సూచనలు చేస్తోందా?**

**జవాబు:** ద్రవ్య బిల్లు-2025లో ప్రతిపాదించిన సవరణలన్నీ ఆదాయపు పన్ను బిల్లు-2025లో కూడా ఉన్నాయి. అందువల్ల, కొత్త బిల్లు నిబంధనలను చదువుకునే సందర్భంలో ద్రవ్య బిల్లు-2025లోని ప్రతిపాదిత సవరణలతో నవీకరించిన ఆదాయపు పన్ను చట్టం-1961 నిబంధనలను పోల్చి చూడాలని వినియోగదారులకు సూచించారు. కాబట్టి, బిల్లులో ఎలాంటి అదనపు పదాలను జోడించలేదు. "ఫైనాన్స్ కంపెనీ" లేదా "ఫైనాన్స్ యూనిట్" అనే రెండు గ్రూప్ సంస్థల మధ్య

ముందస్తు చెల్లింపులు లేదా రుణాలను 'డివిడెండ్' నిర్వచనం నుంచి మినహాయించాలని ద్రవ్య బిల్లు-2025 ప్రతిపాదించింది. సదరు ప్రతిపాదన మాత్రమే ఈ కొత్త బిల్లులో చేర్చారు.

## II. లాభాపేక్ష లేని సంస్థలు

## తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు

### ప్ర II.1 లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన నిబంధనలను ఈ బిల్లులో ఎందుకు పునరుద్ధరించారు?

**జవాబు:** ధార్మిక స్వభావం కలిగిన కార్యకలాపాల్లో నిమగ్నమైన, ప్రభుత్వ నిధులతో కూడిన సంస్థలతో సహా వివిధ సంస్థలకు ఆదాయపు పన్ను చట్టం మినహాయింపులను అందిస్తుంది. వీటితో పాటు, సామాజిక ప్రయోజనాలను కల్పించే కొన్ని కార్యకలాపాలు సాగించే సంస్థలకు కూడా నిర్దిష్ట మినహాయింపు లభిస్తుంది. ఈ సంస్థలు విరాళాలు, స్వచ్ఛంద విరాళాలను స్వీకరిస్తాయి. దాతృత్వ స్వభావం కలిగిన కార్యకలాపాల నుంచి ఇతర ఆదాయాలను కలిగి ఉంటాయి. 2023-24 మదింపు సంవత్సరానికి సంబంధించి 2024 నవంబర్ 30 వరకు ఈ సంస్థలు ఎలక్ట్రానిక్ రూపంలో దాఖలు చేసిన రిటర్నుల సంఖ్య 2,50,682. అలాగే 2022-23 లో ధార్మిక, మతపరమైన ప్రయోజనాల కోసం ఆయా సంస్థలు దరఖాస్తు చేసుకున్న మొత్తం రూ. 10,01,572.04 కోట్లు. అందువల్ల, లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన అన్ని నిబంధనలను అవగాహన, అంగీకారం, సౌలభ్యం కోసం సరళీకృతం,ఏకీకృతం చేయడం అవసరమని భావించారు

### ప్ర II.2 ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలో లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన నిబంధనలు ఎక్కడ ఉన్నాయి?

**జవాబు:** నమోదిత (రిజిస్టర్ అయిన) లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు ఈ కింది అధ్యాయాలలో ఉన్నాయి:

**i.** అధ్యాయం 1: ధార్మిక ప్రయోజనం సెక్షన్ 2(15)
**ii.** అధ్యాయం 3: సెక్షన్ 10(23C), సెక్షన్ 11, సెక్షన్ 12, సెక్షన్ 12A, సెక్షన్ 12AA, సెక్షన్ 12AB, సెక్షన్ 12AC, సెక్షన్ 13

**iii.** అధ్యాయం 6A: సెక్షన్ 80G

**Iv.** అధ్యాయం 12: సెక్షన్ 115 BBC, సెక్షన్ 115 BBI

**v.** అధ్యాయం 12 EB: సెక్షన్ 115TD, సెక్షన్ 115TE, సెక్షన్ 115TF

### ప్ర II.3. ఎన్పీఓలకు సంబంధించి ప్రస్తుత చట్టంలోని నిబంధనలతో సవాళ్లు ఏమిటి?

**జవాబు:** నమోదైన లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలను ఈ  కింది కారణాల వల్ల అర్థం చేసుకోవడం కష్టం:

**i.** నిబంధనలు వివిధ రకాల అధ్యాయాలలో ఉన్నాయి. అనేక క్రాస్ రిఫరెన్సులు కూడా ఉన్నాయి.

**ii.** నమోదిత లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన నిబంధనలు కాలక్రమేణా మార్పులకు లోనయ్యాయి. ఫలితంగా, ప్రస్తుత చట్టంలో వివరణలు, నిబంధనల రూపంలో అనేక సవరణలు తీసుకువచ్చారు. ఇవి చదవడానికి క్లిష్టంగా ఉంటాయి. కేవలం 11వ సెక్షన్ లోనే 13 వివరణలు, 16 నిబంధనలు ఉన్నాయి.

**iii.** విభిన్న నిబంధనలు, వివరణల పరస్పర సంబంధం దీనిని అర్థం చేసుకోవడం చాలా కష్టతరం చేస్తుంది.

## ప్ర II.4. నమోదిత లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన నిబంధనలను పునఃసమీక్షించేటప్పుడు అనుసరించే విధానం ఏమిటి?

**జవాబు:** లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన నిబంధనలను పునఃసమీక్షించేటప్పుడు ఈ  కింది విధానాన్ని అనుసరించారు:

ప్రస్తుత చట్టం ట్రస్ట్, ఇన్స్టిట్యూషన్, యూనివర్శిటీ, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్, హాస్పిటల్ వంటి వివిధ పదాలను వివిధ నిబంధనల్లో ఉపయోగిస్తుంది. అంతర్జాతీయ పద్ధతులకు అనుగుణంగా నమోదిత లాభాపేక్ష రహిత సంస్థ అనే సాధారణ పదాన్ని బిల్లులో ఉపయోగించారు.

సెక్షన్ 10(23C)లో 'అప్రూవల్' అనే పదాన్ని, సెక్షన్ 12ABలో 'రిజిస్ట్రేషన్' అనే పదాన్ని ఉపయోగిస్తున్నారు. గందరగోళాన్ని నివారించడానికి బిల్లులో "రిజిస్ట్రేషన్" ను ఉపయోగించారు.

నమోదిత లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన అన్ని నిబంధనలను చాప్టర్ 17  పార్ట్ B లో "B.—
నమోదిత లాభాపేక్షలేని సంస్థలకు ప్రత్యేక నిబంధనలు" అనే శీర్షికతో పొందుపరిచారు. ఇందులో ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్11, సెక్షన్12, సెక్షన్ 12A, సెక్షన్12AA, సెక్షన్12AB, సెక్షన్13, సెక్షన్ 115BBC, సెక్షన్ 115
BBI, సెక్షన్ 115 TD, సెక్షన్ 115 TE, సెక్షన్ 115 TF,  సెక్షన్ 80G(5) మొదటి, రెండో  నిబంధనల ప్రకారం అనుమతి సంబంధిత నిబంధనలు ఉన్నాయి.

నమోదిత సంస్థలకు సంబంధించిన అన్ని అనవసరమైన నిబంధనలను తొలగించారు.

వివిధ సందర్భాలను బట్టి స్పష్టంగా అర్థం చేసుకోవడానికి కొన్ని నిబంధనలను పట్టిక రూపంలో అందించారు, ఉదాహరణకు:

ఎ. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు;

బి. నిర్దిష్ట ఆదాయం, అది పన్ను పరిధిలోకి వచ్చే పన్ను సంవత్సరం;

సి.  పెరిగిన ఆదాయంపై పన్ను

**ప్ర II.5. ఈ అభ్యాసం ఫలితంగా ఎన్ని పదాలు తగ్గాయి?**

**జవాబు:** ఈ అభ్యాసం ఫలితంగా పదాలు సుమారు 12,800 నుంచి 7,600 కు గణనీయంగా తగ్గాయి.

**ప్ర II.6. కొత్త భాగం ఎలా ఉంటుంది?**

**జవాబు:** కొత్త భాగం XVII-B నిర్మాణం కింది విధంగా ఉంటుంది

| -1రిజిస్ట్రేషన్ | -2ఆదాయం | -3**వాణిజ్య కార్యకలాపాలు** | -4సమ్మతి | -5ఉల్లంఘనలు |
|---|---|---|---|---|
| . .రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు<br>.పన్ను విధానం మార్చుకోవడం | రిజిస్టర్డ్ .ఎన్‌పీఓ ఆదాయంపై పన్ను<br>.క్రమం తప్పక వచ్చే ఆదాయం (రెగ్యులర్)<br>పన్ను వర్తించే రెగ్యులర్ . ఆదాయం<br>.ప్రత్యేక రూపంలో (స్పెసిఫైడ్) వచ్చే ఆదాయం<br>మొత్తం ఆదాయంలో కలపని . ఆదాయం<br>.ధార్మిక సంస్థ లకు ఇచ్చే విరాళం<br>.నిర్దిష్ట ట్రస్ట్ లకు ఇచ్చే విరాళం<br>.వర్తించే ఆదాయం<br>.నిర్దిష్ట ఆదాయం<br>. నిర్దిష్ట మార్గంలో సమకూరే ఆదాయం | . ఆస్తిగా పరిగణించే వ్యాపారం<br>రిజిస్టర్డ్ ఎన్‌పీఓ ద్వారా .<br>వాణిజ్య కార్యకలాపాలు<br>జీపీయూతో రిజిస్టర్డ్ .<br>ఎన్‌పీఓ ద్వారా వాణిజ్య కార్యకలాపాలు | .ఖాతా పుస్తకాలు<br>ఆడిట్ .<br>ఆదాయపు రిటర్న్ .<br>అనుమతించిన పెట్టుబడి .<br>పద్ధతులు | .ప్రత్యేకంగా పేర్కొన్న నిబంధనలాలు ఉల్లంఘించడం<br>. సమకూర్చుకున్న ఆదాయంపై పన్ను<br>ఇతర ఉల్లంఘనలు .<br>**విరాళాలకు ఆమోదం .**<br>**80 పాత)G(**<br>**వివరణలు .** |

లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించిన మొత్తం భాగాన్ని 7 ఉప భాగాలుగా విభజించారు, ఇందులో రిజిస్ట్రేషన్, ఆదాయం, వాణిజ్య కార్యకలాపాలు, షరతులు, ఉల్లంఘనలు, విరాళాల అర్హత, వివరణల ప్రయోజనాల కోసం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి.

**ప్ర II.7. ప్రస్తుత చట్టంలో ఉపయోగించని 'నమోదిత లాభాపేక్షలేని సంస్థ' అంటే ఏమిటి?**

**జవాబు:** ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలో ట్రస్ట్, ఇన్స్టిట్యూషన్, యూనివర్సిటీ, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్, హాస్పిటల్ వంటి వివిధ పదాలను వివిధ నిబంధనల్లో ఉపయోగిస్తున్నారు. నమోదిత

లాభాపేక్ష రహిత సంస్థ అనే పదం ఆదాయపు పన్ను చట్టం-1961 లోని సెక్షన్ 12 A,
12 AA లేదా 12 AB లేదా సెక్షన్ 10
(23 C) కింద చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న వ్యక్తిని సూచిస్తుంది. అటువంటి రిజిస్ట్రేషన్ను రద్దు చేయలేదు.
'నమోదిత లాభాపేక్ష రహిత సంస్థ' అనే సాధారణ పదాన్ని గందరగోళాన్ని నివారించడానికి, బిల్లులోని నిబంధనలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఉద్దేశించారు.

## ప్ర II.8. కొత్త నిబంధనల కింద రిజిస్ట్రేషన్ అర్థం ఏమిటి? అదే రిజిస్ట్రేషన్ పదాన్ని ఇప్పుడు ఆమోదంగా కూడా ఉపయోగించవచ్చా?

**జవాబు:** సెక్షన్ 10(23C)లో 'అప్రూవల్' అనే పదాన్ని, సెక్షన్ 12ABలో 'రిజిస్ట్రేషన్' అనే పదాన్ని ఉపయోగిస్తున్నారు. గందరగోళాన్ని నివారించేందుకు,"రిజిస్ట్రేషన్" అనే పదాన్ని బిల్లులో నిర్వచించారు, ఇందులో ప్రాథమిక నమోదు, ప్రాథమిక అనుమతి లేదా అనుమతిని కూడా చేర్చారు. ఇవి ఆదాయపు పన్ను చట్టం-
1961 సెక్షన్ 10(23C) లేదా 12AB(1) రెండో నిబంధనలోనూ, కొత్త ఆదాయపు పన్ను బిల్లు,
2025లో ప్రతిపాదిత 332వ విభాగంలోనూ పేర్కొన్న విధంగా ఉంటాయి. అయితే, ఇది ఆదాయపు పన్ను చట్టం-
1961 సెక్షన్ 80G(5) రెండో నిబంధన లేదా 2025, ఆదాయపు పన్ను బిల్లు 354వ విభాగంలోని అనుమతిని కలిగి ఉండదు.

## ప్ర II.9. ప్రస్తుతమున్న నమోదైన లాభాపేక్షలేని సంస్థలు కొత్త నిబంధనల ప్రకారం మళ్లీ తమను తాము రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందా?

**జవాబు:** నమోదైన లాభాపేక్షలేని సంస్థలకు మినహాయింపు ఇవ్వడానికి రెండు విధానాలు ఉన్నాయి. మొదటి విధానం సెక్షన్ 10(23C)లో ఉండగా, రెండో విధానం ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 11 నుంచి 13 వరకు ఉంది. ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 115BBC,
115బీBBI, 115TD, 115TE,
115TF, సెక్షన్ 2(15)లలో రెండు విధానాలకు ఉమ్మడిగా కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఫైనాన్స్ (నెం.2) చట్టం,
2024 ప్రకారం 2024 అక్టోబర్ 01 లేదా ఆ తర్వాత మొదటి విధానంలో ఎటువంటి దరఖాస్తు చేయకూడదు. అయితే, మొదటి విధానం కింద మంజూరు చేసిన అనుమతులు వాటి ఆమోదం గడువు వరకు చెల్లుబాటు అవుతాయి. ఆ తర్వాత రెండో విధానంలో రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

బిల్లులోని నిబంధనల ప్రకారం, అన్ని నమోదైన లాభాపేక్షలేని సంస్థలకు ప్రయోజనాలను పొందడానికి అర్హత ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం-1961 లోని సెక్షన్ 12 A,
12 AA లేదా 12 AB లేదా సెక్షన్ 10
(23 C) కింద చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న వ్యక్తిని రిజిస్టర్డ్ లాభాపేక్ష లేని సంస్థగా నిర్వచించారు. అటువంటి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయలేదు.

అందువల్ల, మొదటి, రెండో విధానం కింద ఇప్పటికే నమోదైన లాభాపేక్ష లేని సంస్థల అర్హతను పరిరక్షించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది.

**ప్ర II.10. నిబంధనలను మెరుగ్గా అర్థం చేసుకోవడానికి కొత్త నిబంధనలు ఏవిధంగా సహాయప డతాయో ఒక ఉదాహరణ ఇవ్వగలరా?**

**జవాబు:** ప్రస్తుత చట్టంలోని నిబంధనల్లో అనేక పరస్పర సూచనలు ఉన్నాయి. కొత్త ఆదాయ పన్ను బిల్లు-2025 లోని ప్రతిపాదిత సెక్షన్ 332
(3) లోని పట్టిక ద్వారా వివిధ సందర్భాలలో దరఖాస్తు సమర్పించే గడువు, ఉత్తర్వు ఇచ్చే గడువు, రిజిస్ట్రేషన్ చెల్లుబాటు వ్యవధిని చాలా సరళంగా, స్పష్టంగా అందించారు.

**ప్ర II.11. నమోదైన లాభాపేక్షలేని సంస్థల ఆదాయానికి పన్ను విధింపుపై ప్రత్యేక ప్రతిపాదిత సెక్షన్ 334 ఉంది. నమోదిత లాభాపేక్షలేని సంస్థల ఆదాయంపై ఏదైనా అదనపు పన్ను విధించాలని ప్రతిపాదించారా?**

**జవాబు:** లేదు. నమోదైన లాభాపేక్షలేని చాలా సంస్థలు తమ రెగ్యులర్ ఆదాయంలో 85% ధార్మిక లేదా మతపరమైన ప్రయోజనాలకు వర్తింపజేస్తాయి కాబట్టి, వారి విషయంలో పన్ను పరిధిలోకి వచ్చే సాధారణ ఆదాయం శూన్యం కాబట్టి వారికి పన్ను చెల్లించే బాధ్యత ఉండదు. అయితే, ఒక నమోదిత లాభాపేక్షలేని సంస్థ తన నిర్దేశిత ఆదాయంలో 85%ను వినియోగించలేకపోతే లేదా కూడబెట్టలేకపోతే, ఆ పన్ను సంవత్సరానికి సంబంధించి, దానం చేసిన లేదా ధార్మిక ప్రయోజనాల కోసం వినియోగించిన లేదా కూడబెట్టిన మొత్తాన్ని తగ్గించిన తర్వాత మిగిలిన నియమిత ఆదాయాన్ని పన్ను చెల్లించాల్సిన ఆదాయంగా పరిగణిస్తారు.

**ప్ర II.12. నిర్దిష్ట ఆదాయం అంటే ఏమిటి? అది నమోదిత లాభాపేక్షలేని సంస్థల ఏదైనా కొత్త ఆదాయంపై పన్ను విధించాలని ప్రతిపాదిస్తుందా?**

**జవాబు:**: లేదు. కొత్త ఆదాయంపై పన్ను విధించాలని ప్రతిపాదించలేదు. సెక్షన్ 13, సెక్షన్ 115BBC, సెక్షన్ 115BBI వంటి వివిధ నిబంధనల్లో వివిధ ఉల్లంఘనలకు సంబంధించిన ఆదాయానికి పన్ను విధించేందుకు ప్రస్తుత చట్టం అవకాశం కల్పిస్తోంది. ఇలాంటి అన్ని నిబంధనలను ఒకే చోటకు తీసుకురావాలని ఈ బిల్లు కోరుతోంది.

**ప్ర II.13. సెక్షన్ 11(1A) కింద మూలధన లాభాలకు సంబంధించిన నిబంధనలను తొలగించారా? దాని వెనుక ఉన్న హేతుబద్ధతను వివరించగలరా?**

**జవాబు:** ప్రస్తుత ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 11(1ఎ) ప్రకారం, పూర్తిగా ధార్మిక లేదా మతపరమైన ప్రయోజనాల కోసం ట్రస్ట్ కింద ఉన్న ఆస్తిని అమ్మినప్పుడు, విక్రయం ద్వారా లభించిన మొత్తాన్ని పూర్తిగా లేదా కొంత భాగంగా మరో మూలధన ఆస్తిని కొనుగోలు చేయడానికి వినియోగిస్తే వచ్చే మూలధన లాభాన్ని సెక్షన్ లో పేర్కొన్న ప్రకారం ధార్మిక లేదా మతపరమైన ప్రయోజనాలకు ఖర్చు చేసినట్టు పరిగణిస్తారు.

నమోదిత లాభాపేక్షలేని సంస్థ లక్ష్యాల కోసం ఒక ఆస్తి కొనుగోలు చేయడానికి అయ్యే వ్యయాన్ని ఆ

దాయ వినియోగంగా పరిగణిస్తారు కాబట్టి, ఈ నిబంధనలను అనవసర మైనవిగా గుర్తించి వాటిని తొలగించారు.

### ప్ర II.14. డీమ్డ్ అప్లికేషన్ కు సంబంధించిన నిబంధనలను కూడా బిల్లులో తొలగించారు. దీనికి గల కారణాన్ని వివరించగలరా?

**జవాబు:** నమోదిత లాభాపేక్షలేని సంస్థలకు రెండు రకాల మార్గాల్లో నిధులు సేకరించడాన్ని అనుమతిస్తారు. మొదటిది, సెక్షన్ 11
(2) నిబంధనల ప్రకారం, దాన్ని ఐదు పన్ను సంవత్సరాల కాలానికి అనుమతిస్తారు. రెండోది, సెక్షన్ 11(1) లోని వివరణ 1(2) ప్రకారం, కొన్ని నిర్దిష్ట కారణాల కోసం (సాధారణంగా ఆదాయం అందక పోవడంతో ఒక సంవత్సరం పాటు కూడబెట్టడం) వినియోగించినట్లు పరిగణించే అనుమతి ఉంటుంది. దీనికి సంబంధించి ఈ రెండురకాల నిబంధనలు అమలులో, వివరణలో సంక్లిష్టతను కలిగిస్తున్నాయి.

ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 11(1)కు వివరణ 1(2) కింద డీమ్డ్ అప్లికేషన్ కు సంబంధించిన నిబంధనలను హేతుబద్ధీకరించారు. ఇది వివాదాలను తగ్గించడానికి, షరతులను సులభతరం చేయడానికి సహాయపడుతుంది. బిల్లులోని ప్రతిపాదిత సెక్షన్ 342 కింద నిధుల సేకరణ నిర్ణీత ఫారమ్‌లో పేర్కొన్న ఏ ప్రయోజనం కోసం అయినా కావచ్చు.

# III. సెక్షన్-10 'మినహాయింపులు'

## తరచు అడిగే ప్రశ్నలకు జవాబులు:

### ప్ర III.1: ఆదాయపు పన్ను చట్టం-1961 ని అనుసరించి ప్రస్తుతం అమల్లో ఉన్న సెక్షన్-10 కింద ఇస్తున్న మినహాయింపుల గురించి తెలియజేయండి...

జవాబు: ప్రస్తుతం అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961, సెక్షన్-10లో మినహాయింపులకు సంబంధించిన నియమ నిబంధనలు ఉన్నాయి. వివిధ ఆదాయ వర్గాలు, వ్యక్తులకు సంబంధించిన మినహాయింపులను సెక్షన్-10లోని 140 క్లాజులు తెలియజేస్తాయి. ఆయా వ్యక్తులు, వర్గాలకు మినహాయింపులు, ఆదాయం, మినహాయింపుల ఉపసంహరణలకు సంబంధించిన నిర్ణయాల్లో పలు సంవత్సరాలుగా చేపట్టిన మార్పుల అనంతరం ఇప్పటి సెక్షన్-10 రూపుదిద్దుకుంది.

### ప్ర III.2: ప్రస్తుత నియమాలను అర్థం చేసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందుల గురించి తెలియజేయండి...

జవాబు : ఆదాయపు పన్ను చట్టం-1961, సెక్షన్-10 పరిచయ వాక్యంతో మొదలయ్యి, మినహాయింపుల వివరాలు క్లాజుల రూపంలో ఉండటం వల్ల పత్రం తయారీలో కొంత అయోమయం కనిపిస్తుంది. సెక్షన్-10 లోని 23వ క్లాజులో (i), (ii), (iii), (iiia), (iiiaa), (iiiaaa), (iiiaaaa), (iiiab), (iiiac), (iiiad),

(iiiae), (iv), (v), (vi), (via) వంటి 15 ఉప క్లాజులు ఉన్నాయి. 23C క్లాజులో మొత్తం 24 నిబంధనలను పేర్కొన్నారు. 23C క్లాజులోని 3వ నిబంధనలో అందుకు సంబంధించిన 7 వివరణలు ఉన్నాయి, ఇందులో తిరిగి 2వ వివరణలో 8 నిబంధనలను పేర్కొన్నారు. అంటే, క్లాజుల్లో నిబంధనలు, వాటి గురించిన వివరణలే కాక, వివరణలకు సంబంధించి తిరిగి నిబంధనలు ఉన్నాయన్నమాట! దాంతో ఈ నిబంధనలను అర్థం చేసుకోవడంలో కొంత గజిబిజి ఉంది.

**ప్ర III.3: ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం-1961లో సెక్షన్ 10 లోని నిబంధనలను కొత్త బిల్లు రూపకల్పనలో ఏవిధంగా పరిగణన లోకి తీసుకున్నారు?**

జవాబు : నిబంధనల పునః రూపకల్పనలో పాటించిన విధానం గురించి వివరాలు:

i. దిగువ పేర్కొన్న విధంగా నిర్దిష్ట వర్గం పన్ను చెల్లింపుదారులకు సంబంధించినవి.

ii. మినహాయింపుల నిబంధనలను 6 వేర్వేరు షెడ్యూళ్ళలో పొందుపరిచారు. అనవసరమైన నిబంధనలను తొలగించారు.

iii. మినహాయింపునకు అర్హమైన ఆదాయం, అర్హత గల వ్యక్తులు, వర్తించే షరతుల వివరాలను సులభంగా అర్థం చేసుకునేందుకు వీలుగా పట్టికలోని ప్రతి షెడ్యూల్ లో విడిగా అందించారు.

సెక్షన్-10 లోని అన్ని క్లాజులనూ 6 షెడ్యూళ్ళుగా విభజించారు:

| | |
|---|---|
| **షెడ్యూల్ II** | వ్యవసాయ సంబంధిత ఆదాయం వంటి మినహాయింపు గల ఆదాయాలు |
| **షెడ్యూల్ III** | •నిర్దిష్ట ఆధాయాలపై మినహాయింపు కోసం అర్హులైన నిర్దిష్ట వ్యక్తులు అనగా సంస్థల భాగస్వాములు, హెచ్‌యుఎఫ్ మొదలైనవారు. |
| **షెడ్యూల్ IV** | •ప్రవాసుల కోసం మినహాయింపులు |
| **షెడ్యూల్ V** | •వ్యాపార ట్రస్టులు, సావరీన్ వెల్త్ ఫండ్స్ మొదలైన వాటికి మినహాయింపు |
| **షెడ్యూల్ VI** | •ఐఎఫ్ఎస్‌సీ యూనిట్‌లకు మినహాయింపులు |
| **షెడ్యూల్ VII** | •పన్ను మినహాయింపు గల వ్యక్తులు |

**ప్ర III.4: ఈ కసరత్తు వల్ల ఎన్ని పదాలను తగ్గించగలిగారు?**

జవాబు : సెక్షన్-10కి సంబంధించి చేపట్టిన కసరత్తు వల్ల ఆదాయపు పన్ను చట్టం-1961 లో గల 30,000 పదాలను నూతన ఆదాయపు పన్ను చట్టం-2025 లో 13,500 పదాలకు కుదించగలిగారు.

**ప్ర III.5: సంక్లిష్టతలను తగ్గించేందుకు ముసాయిదా బిల్లు ఎటువంటి ప్రతిపాదనలు చేస్తోంది?**

జవాబు : పైన పేర్కొన్న III.10, III.11 ప్రశ్నలను అనుసరించి నిబంధనల హేతుబద్ధీకరణ చేపట్టడం సహా ప్రస్తుతమున్న సెక్షన్-10 లోని 90 వివరణలను, 134 నిబంధనలను కొత్త బిల్లు నుంచి పూర్తిగా తొలగించారు.

**ప్ర III.6: మినహాయింపుల నిబంధనలను షెడ్యూళ్ళలోకి చేర్చదలిస్తే, బిల్లుకు సంబంధించిన ప్రాథమిక పత్రంలో నిబంధనల మాటేమిటి?**

జవాబు : ప్రతిపాదిత బిల్లులోని 11వ సెక్షన్ లో మినహాయింపులకు సంబంధించి కొన్ని నిబంధనలు మాత్రం ఉంటాయి, తతిమ్మా వాటిని షెడ్యూళ్ళలో చేరుస్తారు.

**ప్ర III.7: షెడ్యూళ్ళలో చేర్చని సెక్షన్-10 క్లాజుల మాటేమిటి?**

జవాబు : ఆదాయపు పన్ను చట్టం-1961, సెక్షన్-10లోని కాలం చెల్లిన క్లాజులను షెడ్యూళ్ళలో చేర్చలేదు. అయితే, గతంలో చేసిన మదుపులు వంటి వాటి సంరక్షణ కోసం ముసాయిదా బిల్లులోని సేవింగ్ క్లాజ్ కింద కొన్ని మినహాయింపులను కల్పించారు.

# IV జీతభత్యాలు, ఇంటి రూపంలో ఆస్తి

## తరచు  అడిగే ప్రశ్నలకు జవాబులు

### ప్ర IV.1:  పన్ను చెల్లింపుదారులకు సులభంగా అర్థమయ్యేందుకు జీతభత్యాలు, ఇంటి రూపంలో ఆస్తి (హౌస్ ప్రాపర్టీ) కి సంబంధించి, కొత్త బిల్లులోని నిబంధనల్లో భాషాపరంగా, రూపకల్పన పరంగా ఎటువంటి సరళీకరణ జరిగింది?

**జవాబు :** చట్టాన్ని అర్థం చేసుకోవడంలో మరింత స్పష్టత, సులభమైన ఆచరణ ధ్యేయంగా సరళీకరణను చేపట్టారు.  జీతభత్యాలు, ఇళ్ళకు సంబంధించి ఆస్తిపై పన్ను చెల్లింపుదారులు స్వయంగా ఆయా అధ్యాయాలను చదివి, ఆకళింపు చేసుకుని పన్నును చెల్లించేందుకు అనువుగా సంబంధిత అధ్యాయాలను రచించారు. ఈ అధ్యాయాలను సిద్ధం చేసేప్పుడు వీటి పరిధిలోకి వచ్చే పన్నుచెల్లింపుదారుల సాధారణ సమస్యలను పరిగణనలోకి తీసుకున్నారు.

### ప్ర IV.2: అధ్యాయాన్ని ఏ విధంగా సరళీకరించారు? కొత్త అధ్యాయంలో ఎన్ని పదాలను తగ్గించగలిగారు?

**జవాబు** :: కొత్త కూర్పులో అనవసరమైన నిబంధనలను తొలగించడంతో అధ్యాయం నిడివి గణనీయంగా తగ్గింది, అయితే అవసరమైన నిబంధనలకు యథాస్థానం కల్పించారు.

వివిధ విభాగాల్లో ఉన్న నిబంధనలు, వివరణలను సులభంగా అర్థం చేసుకునేందుకు, సమగ్రంగా అందించేందుకు వీలు కల్పిస్తూ వీటిని ప్రధాన నిబంధన పత్రంలో పొందుపరిచారు. ముఖ్యమైన మార్పులను కింది పట్టికలో పేర్కొన్నారు:

- ‘జీతభత్యాల’   విభాగంలో గల పదాలను 4401 నుంచి 3420కి తగ్గించారు, ‘హౌస్ ప్రాపర్టీ’ విభాగంలో ముందున్న 1658 పదాలను 1177కు కుదించారు.

- జీతానికి సంబంధించిన అన్ని నిబంధనలను ‘జీతభత్యాలు’   విభాగంలో చేర్చారు – దాంతో పన్ను చెల్లింపుదారు ఇకపై వివిధ అధ్యాయాలను విడిగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉండబోదు.

- ‘పర్క్విజైట్’   (జీతం కాక ఇతర సదుపాయాలు),’ ప్రాఫిట్ ఇన్ లియూ ఆఫ్ సేలరీ’   (జీతానికి బదులు లాభంలో వాటా), ‘స్టాండర్డ్ డిడక్షన్’   వంటి కీలక పదాల స్థానంలో సులభంగా అర్థమయ్యే సరళమైన భాషను వినియోగించారు. వీటికి ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించారు.

- ‘పర్క్విజైట్’   వంటి న్యాయ, సాంకేతికపరమైన పారిభాషిక పదాల వినియోగాన్ని తగ్గించి, సులభగ్రాహ్యంగా ఉండే పదజాలంతో అధ్యాయాలను  రచించారు.

● కొన్ని 'నిబంధనల' ను 'నియమాలు' విభాగంలోకి చేర్చారు. అనవసరమైన అంశాల చేరిక, ఒకే విషయాన్ని పలు మార్లు చెప్పే విధానానికి స్వస్తి చెప్పి, మరింత సునాయాసంగా చదివేందుకు అనువుగా కొత్త రచన చేశారు.

### ప్ర IV.3: 'జీతభత్యాలు' , 'ఇళ్ళు(హౌజ్ ప్రాపర్టీ)' అధ్యాయాల్లో మరిన్ని మార్పులను ఎందుకు చేపట్టలేదు?

**జవాబు** : ప్రస్తుతమున్న వ్యవస్థను సరళీకరించాలన్న ఉద్దేశంతో తప్ప, మొత్తం వ్యవస్థను సమూలంగా మార్చాలన్న ఉద్దేశంతో ఈ కసరత్తును చేపట్టలేదు. ప్రతిపాదిత బిల్లు పాత చట్టం కొనసాగింపుగానే పనిచేస్తూ మరింత స్పష్టతతో సమర్థంగా ఉపయోగపడుతుంది.

'హౌజ్ ప్రాపర్టీ' అధ్యాయంలోని నియమ నిబంధనలను సాధారణ ప్రజలు సులభంగానే అర్థం చేసుకుంటున్నారని గుర్తించారు. ఇళ్ళ వార్షిక విలువ, సొంత ఇంటిలో నివాసం వంటి అంశాలు అందరికీ అర్థమయ్యే రీతిలోనే ఉన్నట్లు, వీటికి సంబంధించి పెద్దగా వివాదాలు లేవనీ గుర్తించారు. దాంతో 'హౌజ్ ప్రాపర్టీ' కి సంబంధించి లెక్కలు సులభంగానే గణించగలుగుతున్నారు. దరిమిలా ఈ అధ్యాయంలో పెద్ద మార్పులు అవసరం లేదని తీర్మానించడంతో కొత్త పద్ధతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మారవచ్చని భావిస్తున్నారు.

# V. వృత్తి, వ్యాపారాల్లో లాభాలు

## తరచు అడిగే ప్రశ్నలకు జవాబులు:

### ప్ర V.1: 'వృత్తి, వ్యాపారాల్లో లాభాలు' అధ్యాయంలో చేసిన ముఖ్యమైన మార్పులు ఏవి?

**జవాబు :** 'వృత్తి, వ్యాపారాల్లో లాభాలు' అధ్యాయంలో చేసిన ముఖ్యమైన మార్పులు ఈ కింది విధంగా ఉన్నాయి:

**i.** అధ్యాయంలోని విభాగాల పొందిక, వాటి మధ్య హేతుబద్ధమైన అమరికలు వంటి అంశాలతో సమగ్రమైన పాఠం కోసం చేసిన మార్పులు.

**ii.** దేశవాసులు, విదేశాల్లో నివసిస్తున్న పౌరులకు విధించే ఊహాజనిత పన్ను వంటి వివిధ విభాగాలకు చెందిన ఒకే రకమైన అంశాలను ఒక చోటికి చేర్చి, మరింత క్లుప్తత, సరళత ప్రతిబింబించేలా అధ్యాయాల రూపకల్పన.

**iii.** అధ్యాయంలో చెల్లాచెదురుగా ఉన్న 'ఉద్యోగుల సంక్షేమ నిధిపై తగ్గింపులు' వంటి ఒకేరకమైన నిబంధనలను ఒక దగ్గరికి చేర్చడం ద్వారా వాటిని సులభంగా అర్థం చేసుకుని, పాటించే వీలు కలుగుతుంది.

**iv.** 'రిటెన్ డౌన్ వేల్యూ' (తరుగుదల అనంతరం గల విలువ) వంటి నిర్వచనాలకు ఫార్ములా ఆధారిత వివరణలను ఇవ్వడం ద్వారా సంక్లిష్టమైన అంశాలను సులువుగా అర్థం చేసుకునే వీలు కలుగుతుంది.

**v.** వాస్తవ వ్యయం వంటి అంశాలను ఇదివరకు నిబంధనలుగానో, లేదా వివరణలుగానో చూపేవారు. ఇప్పుడు సులువుగా అర్థం చేసుకునేందుకు వీలుగా వేర్వేరు సందర్భాలకు సంబంధించిన నిబంధనలను ఒకే పట్టికలోకి చేర్చారు.

**vi.** అయోమయాన్ని నివారించేందుకు, స్పష్టతను పెంచేందుకూ అధ్యాయంలోని అన్ని నిబంధనలను, వివరణలనూ ఉపవిభాగాలుగా విభజించారు.

**vii.** అనవసరమైన పాత పద్ధతులను తొలగించారు.

**viii.** కొందరు పన్ను చెల్లింపుదారులకు ఉద్దేశించినప్రత్యేక వ్యాపారం కోసం రూపొందించిన నిబంధనలను కొత్త షెడ్యూల్ లోకి చేర్చారు. అదే విధంగా సెక్షన్ లోని అంశం మీద దృష్టి కేంద్రీకరించేందుకు, సంక్లిష్టతను నివారించేందుకు వీలుగా కొన్ని ప్రక్రియాపరమైన నిబంధనలను 'నియమాలు' విభాగం కిందకి చేర్చారు.

**ix.** దాంతో మొత్తం పదాల సంఖ్య సగానికి పైగా తగ్గిపోయింది, విభాగాల సంఖ్య కూడా 65 నుంచి 41కి తగ్గింది.

### ప్ర V.2: పీజీబీపీ విభాగంలో సెక్షన్ల క్రమంలో ఎటువంటి మార్పులు, ఎందుకు జరిగాయి?

**జవాబు** : ఒకే తీరులో ఉన్న నిబంధనలను ఒకచోటికి చేర్చే ప్రయత్నం జరిగింది. ఉదాహరణకు, సెక్షన్లు 40, 40A నిబంధనలతో పాటు సాధారణ వ్యయ భత్యాలు (సెక్షన్ 37), వాస్తవ చెల్లింపులకు తగ్గింపులు (సెక్షన్ 43B)కి సంబంధించిన నిబంధనలను ఒకే చోట ఉంచారు. అదేవిధంగా ప్రతిపాదిత 45,46, 47 సెక్షన్లలో శాస్త్రీయ పరిశోధన వ్యయం, సెక్షన్ 35AD (పెట్టుబడి-అనుసంధానిత తగ్గింపులు), నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టు వ్యయం, వ్యవసాయ విస్తరణ ప్రాజెక్టు వ్యయంపై గల నిబంధనలను ఒకచోటకి చేర్చారు.

### ప్ర V.3: ఆదాయపు పన్ను చట్టం-2025 లో 'ఉద్యోగుల సంక్షేమ నిధిపై తగ్గింపులు' నిబంధనల్లో ఎటువంటి మార్పులు జరిగాయి?

జవాబు : ఆదాయపు పన్ను చట్టం-1961 లో ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ ఫండ్, సూపర్ యాన్యువేషన్ ఫండ్ చందాలకు అయ్యే ఖర్చులకు సంబంధించిన నిబంధనలు 40A (7), (9), 36 (1) (iv), (v ) (va) వంటి సెక్షన్ లలో చెల్లాచెదురుగా ఉన్నాయి. ఈ ఖర్చుల నిర్ధారణ జరిపేందుకు ఛార్జింగ్ సెక్షన్లు సహా అనేక ఇతర నిబంధనలను పరిశీలించవలసి ఉంటుంది. కొత్త పన్ను బిల్లులో, ఈ నిబంధనలను ఒకే సెక్షన్ (ప్రతిపాదిత సెక్షన్ 28) కింద ఏకీకృతం చేశారు. దాంతో వీటిని సులభంగా అర్థం చేసుకోవడం, పాటించడం సాధ్యమవుతుంది. భాషను సరళీకృతం చేసినప్పటికీ, పన్ను భారం, మినహాయింపుల్లో ఎటువంటి మార్పు లేదని గమనించాలి.

**ప్రV.4. ఆదాయపు పన్ను బిల్లు -2025 లోని "మొండి బాకీలకు మినహాయింపు, మొండి, సందేహాస్పద రుణ నిబంధనల" కు సంబంధించిన అంశాలలో తేడా ఏమిటి?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం -1961లో మొండిబకాయిల మినహాయింపునకు సంబంధించిన నిబంధనలు సెక్షన్ 36(1)(7), (విఐఎ), 36(2)లో ఉన్నాయి. ఇందులో 10 క్లాజులు/ఉప విభాగాలు, 6 నిబంధనలు, 4 వివరణలు ఉన్నాయి. ఈ నిబంధనలను ఇప్పుడు ప్రత్యేక విభాగంగా క్రోడీకరించి, అన్ని నిబంధనలు, వివరణలను ఉప-సెక్షన్లు / క్లాజులుగా మార్చారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు మొండి బకాయిల నిబంధనలకు సంబంధించిన అనుమతులను పట్టిక రూపంలో అందించారు.. ఈ మార్పుల వల్ల నిబంధనను అర్థం చేసుకోవడానికి, పాటించడానికి సులభం అవుతుంది. అనుమతించదగిన మొత్తం లేదా అనుమతికి సంబంధించిన సమయంలో ఎటువంటి మార్పులు లేవు.

**ప్రV.5. ఐటీ చట్టం- 1961లోని సెక్షన్ 32కు, ఆదాయపు పన్ను బిల్లు-2025లోని కొత్త సెక్షన్ 33కు మధ్య తేడా- తరుగుదల తగ్గింపు - అంటే ఏమిటి?**

**జవాబు:** తరుగుదలకు సంబంధించిన ఆదాయపు పన్ను చట్టం- 1961లోని సెక్షన్ 32 గత 63 ఏళ్లుగా చాలా సంక్లిష్టంగా మారింది. ఇందులో 6 క్లాజులు/ఉప విభాగాలు, 9 నిబంధనలు, 6 వివరణలు ఉన్నాయి. కొత్త బిల్లులో, అన్ని నిబంధనలు, వివరణలను ఉప విభాగాలు / క్లాజులుగా మార్చారు, పద గణనను 40% తగ్గించారు. ఈ మార్పులు నిబంధనను అర్థం చేసుకోవడం, పాటించడం సులభతరం చేస్తాయి. అయితే, తరుగుదల రేటు, అర్హత లేదా అనుమతి విధానంలో ఎటువంటి మార్పు లేదు.

**ప్రV.6. 'వాస్తవ వ్యయం, 'తరుగుదల' నిర్వచనాల్లో చేసిన మార్పులేమిటి?**

**జవాబు:** వివిధ వివరణలు, నిబంధనలు-నియమాలను ఒక పట్టిక రూపంలోకి మార్చడం ద్వారా 'వాస్తవ వ్యయం', 'తరుగుదల' నిర్వచనాలను సరళం చేశారు. అంతే తప్ప ఆ రెండు పదాలకూ ప్రస్తుత నిర్వచనాల్లో ఏ మార్పూ లేదు. అనవసరమైన నిబంధనలను (ఉదా॥ తరుగుదల లెక్కింపులో 'గుడ్‌విల్' సర్దుబాటు వంటివి) మాత్రమే తొలగించారు. పట్టిక రూపంలో ఇచ్చిన వివరణలతో అవగాహన సౌలభ్యంతోపాటు స్పష్టత రావడం వల్ల అస్పష్టతకు తావుండదు.

**ప్రV.7.. 'శాస్త్ర పరిశోధనలపై వ్యయం'కు సంబంధించిన నిబంధనల్లో మార్పులు ఏమిటి?**

**జవాబు:** సెక్షన్ 35లో ఉన్న నిబంధన శాస్త్ర పరిశోధనలకు అయ్యే ఖర్చులను మినహాయించడం గురించి వివరిస్తుంది. కాలక్రమేణా అనేక నిబంధనలను జోడించడం వల్ల ఇది సంక్లిష్టంగా, అనవసరమైన విస్తృతికి మారింది. ఆదాయపు పన్ను బిల్లు-2025 లో, శాస్త్ర పరిశోధన వ్యయాల మినహాయింపులకు స్పష్టతను మెరుగుపరిచారు. ప్రస్తుత విధానాన్ని కొనసాగిస్తూ, కొత్తగా ప్రతిపాదించిన సెక్షన్ 45 లో నిబంధనల గమనాన్ని పునర్వ్యవస్థీకరించారు.

**ప్రV.8. ఐటీ చట్టం-1961లోని సెక్షన్ 43A తో పోలిస్తే 'విదేశీ మారక ద్రవ్య హెచ్చుతగ్గుల ప్రభావాన్ని పెట్టుబడిగా మార్చే విభాగం ఎలా భిన్నంగా ఉంటుంది?**

**జవాబు:** ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 43ఏ ఒక ఆస్తిని కొనుగోలు చేసే సందర్భంలో విదేశీ మారకం రూపంలో చెల్లించాల్సి వచ్చినప్పుడు.. ఆ కరెన్సీ లో హెచ్చుతగ్గుల వచ్చే ప్రయోజనానికి సంబంధించిన విషయాల గురించి తెలియజెబుతుంది. ప్రస్తుతం ఉన్న టెక్స్ట్ సుదీర్ఘంగా, సంక్లిష్టంగా, మళ్లీ మళ్లీ అవే పదాలతో ఉన్నందున కొత్త బిల్లులో, సెక్షన్ అర్థం మారకుండా దానిని నాలుగు ఉప విభాగాలుగా విభజించారు. వీటిని మరింత సమన్వయంతో రూపొందించారు. విభాగం అవగాహనను మరింత సులభతరం చేస్తూ "బాధ్యతలో వైవిధ్యం" అనే సూత్రాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సంక్లిష్టతను తగ్గించారు.

**ప్రV.9. షెడ్యూల్ కు ఏ నిబంధనలు మార్చారు? అందుకు కారణాలు ఏమిటి?**

**జవాబు:** సైట్ రీస్టోరేషన్ ఫండ్, అలాగే నిర్దిష్ట ట్రేడ్ లు, తక్కువ సంఖ్యలో పన్ను చెల్లింపుదారులకు మాత్రమే వర్తించే టీ డెవలప్మెంట్ అకౌంట్, కాఫీ డెవలప్మెంట్ అకౌంట్, రబ్బర్ డెవలప్మెంట్ అకౌంట్లకు సంబంధించిన నిబంధనలను షెడ్యూళ్ళకు మార్చారు. బీమా వ్యాపారానికి సంబంధించిన నిబంధనలు గతంలో మాదిరిగానే షెడ్యూలులో ఉన్నాయి.

**ప్రV.10. ఆదాయపు పన్ను బిల్లు (2025) కింద వాయిదా వ్యయానికి సంబంధించిన నిబంధనలను ఎలా మార్చారు?**

**జవాబు:** టెలికమ్యూనికేషన్ సేవలు, విలీనం, విభజన, స్వచ్ఛంద పదవీ విరమణ పథకాలకు సంబంధించిన వ్యయాలకు సంబంధించిన నిబంధనలను పట్టిక రూపంలో అందించారు. ప్రస్తుత టెక్స్ట్ అవే పదాలతో సాగదీసి ఉన్నందున చదవడం కూడా కష్టతరం అవుతోంది. ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు -2025 లో, ఎటువంటి విధాన మార్పులను సూచించకుండా భాషను మాత్రం సరళతరం చేస్తూ ఈ వ్యయాలను ఒక విభాగంగా ఏకీకృతం చేసే ప్రయత్నం జరిగింది.

**ప్రV.11. కొత్త ఆదాయపు పన్ను బిల్లు -2025లో నివాసితుల ఊహాజనిత పన్నుకు సంబంధించిన నిబంధనలలో ఏమి మార్పు వచ్చింది?**

**జవాబు:** ఈ చట్టంలోని ప్రస్తుత నిబంధనల ప్రకారం వ్యాపారం (సెక్షన్ 44AD), వృత్తి (సెక్షన్ 44ADA), సరకు రవాణా వాహనాలను నడపడం, అద్దెకు తీసుకోవడం లేదా లీజుకు ఇచ్చే వ్యాపారం (సెక్షన్ 44AE) ద్వారా ఆదాయం ఆర్జించే వారికి సరళీకృత పన్ను విధానం ఉంది. ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు -2025 లో, ఎటువంటి విధాన మార్పులను సూచించకుండా సరళమైన భాషతో ఈ సారూప్య పన్ను పథకాలన్నింటినీ పట్టిక రూపంలో ఒక విభాగంగా ఏకీకృతం చేసే ప్రయత్నం జరిగింది. సాధారణ అర్హత నిబంధనలను పట్టిక కింద ఉప విభాగాలుగా జాబితా చేశారు. ఈ విధానం నివాసితుల కోసం ఊహాజనిత పన్ను విధానాలను మరింత స్పష్టంగా అర్థం

చేసుకునేందుకు, సులభంగా చదవడానికి సహాయపడుతుంది ప్రస్తుత నిబంధనలతో పోలిస్తే టెక్స్ట్ నిడివిని గణనీయంగా తగ్గిస్తుంది.

**ప్రV.12. కొత్త ఆదాయపు పన్ను బిల్లులో ప్రవాసీయుల ఊహాజనిత పన్నుకు సంబంధించిన నిబంధనల్లో ఏమి మార్పు వచ్చింది?**

**జవాబు:** ఈ చట్టంలోని ప్రస్తుత నిబంధనల ప్రకారం కొన్ని వ్యాపార కార్యకలాపాల ద్వారా ఆదాయం ఆర్జించే నాన్ రెసిడెంట్లకు సరళీకృత పన్నుల విధానాన్ని అనుమతిస్తారు. ప్రస్తుతం ఈ పన్ను పథకాలు ఐదు విభాగాల్లో విస్తరించి ఉన్నాయి.

ఆర్థిక బిల్లు- 2025 కూడా దేశీయ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకి సేవలను అందించే ప్రవాసీయుల కోసం ఇలాంటి పథకాన్ని ప్రతిపాదించింది.

ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు -2025 లో, భాషను సరళతరం చేస్తూ, ఈ సారూప్య పన్ను పథకాలను పట్టిక రూపంలో ఒక విభాగంగా ఏకీకృతం చేసే ప్రయత్నం జరిగింది. సాధారణ అర్హత నిబంధనలను పట్టిక కింద ఉప విభాగాలుగా జాబితా చేశారు. ఈ విధానం నివాసితులు కానివారికి ఊహాజనిత పన్ను విధానాలపై స్పష్టమైన అవగాహనను అందిస్తుంది, సులభంగా చదవగలుగుతారు. ఇంకా ప్రస్తుత నిబంధనలతో పోలిస్తే టెక్స్ట్ నిడివిని గణనీయంగా తగ్గిస్తుంది.

**ప్రV.13. ఆదాయపు పన్ను బిల్లు-2025లో "సహకార బ్యాంకుల వ్యాపార పునర్వ్యవస్థీకరణ సందర్భంలో మినహాయింపుల లెక్కింపు కోసం ప్రత్యేక నిబంధన" కు సంబంధించిన మార్పులు ఏమిటి?**

**జవాబు:** ఈ విభాగాన్ని సరళతరం చేయడానికి, పునరావృతతను తొలగించడానికి, మునుపటి సహకార బ్యాంకు, తరువాతి సహకార బ్యాంకు/ మారిన బ్యాంకింగ్ కంపెనీకి తరుగుదల, ఇతర మినహాయింపులను నిర్ణయించే ఫార్ములాను విలీనం చేశారు. దీని ద్వారా సెక్షన్ ను సులభంగా అర్థం చేసుకోవచ్చు, అయితే దీని అసలు ఉద్దేశంలో ఎలాంటి మార్పు లేదు.

**ప్రV.14. సర్వీస్ కాంట్రాక్ట్ ల ఆదాయ గుర్తింపు, ఇన్వెంటరీ వాల్యుయేషన్ కోసం బిల్లు లో కొత్త సెక్షన్లను ప్రవేశపెట్టారా?**

**జవాబు:** ఈ బిల్లులో పెద్దగా విధానపరమైన మార్పులేమీ చేయలేదు. సర్వీస్ కాంట్రాక్టుల ఆదాయ గుర్తింపు, ఇన్వెంటరీ వాల్యుయేషన్ కోసం కొత్త సెక్షన్లు ప్రవేశపెట్టలేదు. ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 43CB ఇప్పటికే సర్వీస్ కాంట్రాక్ట్ నుంచి ఉత్పన్నమయ్యే వ్యాపారానికి సంబంధించిన లాభాలు, ప్రయోజనాలను నిర్ణయించే పద్ధతిని సూచిస్తుంది, సెక్షన్ 145 A ఇన్వెంటరీని మదింపు చేసే పద్ధతిని సూచిస్తుంది. ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం సంబంధిత సెక్షన్ కు అనుగుణంగా సర్వీస్ కాంట్రాక్టులు, ఇన్వెంటరీ వాల్యుయేషన్ కు సంబంధించిన క్లాజులుగా బిల్లులోని 57, 277 క్లాజులను ప్రతిపాదించారు.

**ప్రV.15. వ్యాపార వ్యయాల చట్టబద్ధతను పరిశీలించే మదింపు అధికారుల అధికారాలకు సంబంధించి కొత్త బిల్లులో ఏదైనా మార్పు ఉందా?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 37 ప్రకారం 'వ్యాపారం లేదా వృత్తి లాభాలు, ప్రయోజనాలు' శీర్షిక కింద వసూలు చేయాల్సిన ఆదాయాన్ని లెక్కించడానికి, వ్యయాన్ని మినహాయించడానికి షరతులు విధించింది. ఆదాయపు పన్ను బిల్లు-2025లో ఈ నిబంధనల పరిధిని అలాగే ఉంచింది. బిల్లులోని క్లాజ్ 34 ప్రకారం పన్ను చెల్లింపుదారు నిర్వహించే వ్యాపారం లేదా వృత్తి ప్రయోజనాల కోసం ఖర్చును తగ్గించడానికి ఇలాంటి సాధారణ షరతులను అనుమతిస్తుంది.

# 6. నిబంధనల ఏకీకృతం

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్రVI.1 . ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు- 2025 లో పన్నుల విధింపు లేదా ఆదాయాన్ని కలిపే విధానంలో ఏదైనా మార్పు ఉందా?**

**జవాబు:** కొత్త బిల్లులో పన్ను విధింపు, ఆదాయాన్ని కలిపే విధానంలో ఎలాంటి మార్పులు లేవు.

**ప్రVI.2 . ఆదాయాన్ని కలిపే నిబంధనల్లో ఏమి మార్చారు?**

**జవాబు:** భాషను సరళీకరించి, అనవసరమైన నిబంధనలను తొలగించారు. సాధ్యమైన చోట స్పష్టత తీసుకొచ్చారు. గణనలో సులభంగా అర్థం చేసుకోవడానికి, కచ్చితత్వం కోసం ఫార్ములా ప్రవేశ పెట్టారు. ఉదాహరణకు..

| ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ | కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025లో సెక్షన్ |
|---|---|
| ఐటి చట్టం, 1961 లో వివరణ 3 నుంచి ఎస్ 64 (1) వరకు<br><br>వివరణ 3. - క్లాజులు (iv),<br>(vi) ప్రయోజనాల కోసం, ఒక వ్యక్తి తన జీవిత భాగస్వామి లేదా కుమారుడి భార్యకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బదిలీ చేసిన ఆస్తులను (ఇకపై ఈ వివరణలో "బదిలీదారు" అని పిలుస్తారు) బదిలీదారే పెట్టుబడి పెడతాడు<br><br>------<br><br>(i) ఏదైనా వ్యాపారంలో, ఆ పెట్టుబడి అనేది సంస్థలో భాగస్వామిగా పెట్టిన మూలధనం రూపంలో లేకుండా ఉండాలి, లేదా భాగస్వామ్య ప్రయోజనాలను పొందేందుకు అంగీకరించిన పెట్టుబడి కూడా కాకూడదు. అటువంటి పరిస్థితిలో, బదిలీదారు వ్యాపారం నుంచి పొందిన ఆదాయంలో మునుపటి సంవత్సరం మొదటి రోజున ఉన్న ఆస్తుల విలువ, ఆ రోజున వ్యాపారంలో బదిలీదారు పెట్టిన మొత్తం పెట్టుబడికి నిష్పత్తి రూపంలో పరిగణన లోకి తీసుకుంటారు.<br><br>(ii) సంస్థలో భాగస్వామిగా మూలధనం రూపంలో పెట్టుబడి పెడితే, మునుపటి ఏదైనా సంవత్సరంలో బదిలీదారు సంస్థ నుంచి పొందవలసిన వడ్డీ ఆదాయంలోని మునుపటి సంవత్సరం మొదటి రోజున ఉన్న పెట్టుబడి విలువ, ఆ రోజున భాగస్వామిగా మూలధన రూపంలో పెట్టిన మొత్తం పెట్టుబడికి నిష్పత్తిగా లెక్కలోకి తీసుకుంటారు.<br><br>ఆ మునుపటి సంవత్సరంలో ఆదాయదారు మొత్తం ఆదాయంలో దానిని చేరుస్తారు. | ఫార్ములా(నమూనా); :<br><br>A = B × (C/D)<br><br>ఎక్కడ, —<br><br>A= పన్ను సంవత్సరానికి వ్యక్తి చేతిలో ఉన్న ఆదాయం.<br><br>B= పన్ను సంవత్సరంలో వర్తించే విధంగా వ్యాపారం లేదా సంస్థ నుంచి జీవిత భాగస్వామి లేదా కుమారుడి భార్యకు లభించే ఆదాయం లేదా వడ్డీ లేదా రెండూ.<br><br>C= పన్ను సంవత్సరం మొదటి రోజు నాటికి జీవిత భాగస్వామి లేదా కుమారుడి భార్య పెట్టుబడిగా పెట్టిన లేదా విరాళంగా ఇచ్చిన ఆస్తుల విలువ.<br><br>D= మొత్తం పెట్టుబడి లేదా మొత్తం సమకూర్చిన మూలధనం. ఉదాహరణకు,A ను లెక్కిస్తున్న రోజు ప్రకారం, జీవిత భాగస్వామి లేదా కుమారుడి భార్య ద్వారా |

## 7. డీమింగ్ ప్రొవిజన్స్ (ఆదాయపు పన్ను చట్టం, 1961 సెక్షన్ 68-69D)

### తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు

**ప్రVII.1. ఆదాయపు పన్ను బిల్లు-2025లో డీమింగ్ నిబంధనలకు చేసిన ప్రధాన మార్పులను సూచించండి. ఈ మార్పులు కచ్చితత్వాన్ని ఎలా మెరుగుపరిచాయి?**

**జవాబు:** నిబంధనలను సరళతరం చేశారు. సెక్షన్ 69Bని విభజించి సెక్షన్ 69, 69Aలో విలీనం చేశారు. పన్ను రేటుపై వివాదాలను తగ్గించడానికి, కచ్చితత్వాన్ని అందించడానికి, పన్ను రేట్లను సూచించే విభాగం సూచనను ఈ అధ్యాయంలో ఇచ్చారు. అస్పష్టతను తగ్గించడానికి, సాధ్యమైనంత వరకు నిర్దిష్టతను కల్పించారు పన్ను రేటును అధ్యాయంలోనే పేర్కొన్నారు.

**ప్రVII.2. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 68 'క్యాష్ క్రెడిట్స్' పేరును బిల్లులో 'వివరించలేని క్రెడిట్స్'గా ఎందుకు మార్చారు?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 68 ఖాతాల పుస్తకాల్లో కనిపించే వివరించలేని క్రెడిట్లకు (నగదు కారణంగా వచ్చే క్రెడిట్లకు బదులు) పన్ను విధించడానికి సంబంధించినది. కొత్త బిల్లులోని సెక్షన్ 102లో సెక్షన్ నిబంధనలు యథాతథంగా ఉన్నాయి. పేరులో మాత్రమే మార్పు ఉంది. ఈ సెక్షన్ కింద “వివరించలేని క్రెడిట్ల”పై పన్ను కొనసాగుతుంది.

# VIII. నష్టాన్ని రద్దు చేయడం, మళ్లించడం, తరుగుదలను చూపించుకోలేక పోవడం (ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 70-80)

## తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు

**ప్ర. VIII. 1 సంలీనం, వ్యాపార పునర్వ్యవస్థీకరణ సందర్భాల్లో నష్టాల బదలాయింపు పరిమితులకు సంబంధించి ఇటీవలి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన మార్పులను ఆదాయపు పన్ను బిల్లు-2025లో పొందుపరిచారా?**

**జవాబు :** అవును, ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించిన సవరించిన నిబంధనలు బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆదాయపు పన్ను బిల్లు-2025లో ఉన్నాయి.

**ప్ర. VIII. 2: ఈ అధ్యాయంలో అనవసర సెక్షన్లు, నిబంధనల తొలగింపుపై ఉదాహరణలు ఇవ్వగలరా?**

**జవాబు :** ఉన్నాయి… సెక్షన్ 71ఎ, సెక్షన్ 75 ఇందుకు ఉదాహరణ.

| ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ | కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025లోని సెక్షన్ |
|---|---|
| "గృహ ఆస్తి నుంచి ఆదాయం" శీర్షిక కింద నష్టం సర్దుబాటుపై నిబంధనల పరంగా మార్పు:<br><br>71ఎ. "గృహ ఆస్తి నుంచి ఆదాయం" శీర్షిక కింద లెక్కింపులో 1993 ఏప్రిల్ 1 లేదా 1994 ఏప్రిల్ 1తో ప్రారంభమయ్యే మదింపు సంవత్సరపు నికర ఫలితం 'నష్టం' గా తేలిన పక్షంలో సెక్షన్ 24 పరిధిలో ఉప సెక్షన్ (1) క్లాజ్ (vi) కింద సూచించిన మేరకు రుణంగా స్వీకరించిన మూలధనంపై వడ్డీకి సంబంధించినంత వరకూ సర్దుబాటు చేయని నష్టాన్ని 1995 ఏప్రిల్ 1న ప్రారంభమయ్యే మదింపు సంవత్సరానికి మళ్లించవచ్చు. అదిపోగా, ఇంకా నష్టం మిగిలి ఉంటే, దాన్ని ఏదైనా ఇతర ఆదాయ పద్దు శీర్షిక కింద 1996 ఏప్రిల్ 1న ప్రారంభమయ్యే మదింపు సంవత్సరానికి మళ్లించవచ్చు. | పూర్తిగా తొలగింపు |
| సంస్థల నష్టాలు: | పూర్తిగా |

| | |
|---|---|
| మదింపు దారు (అసెస్సీ) ఒక సంస్థ అయితే, 1992 ఏప్రిల్ 1న లేదా దానికిముందు ప్రారంభమయ్యే మదింపు సంవత్సర సంబంధిత ఏదైనా నష్టాన్ని ఏదైనా ఇతర ఆదాయ పద్దుకింద సర్దుబాటు చేయలేకపోయినా… అది ఒకవేళ సంస్థ భాగస్వామికి పంపిణీ అయి ఉంటే- 1993 ఏప్రిల్ 1న ప్రారంభమయ్యే మదింపు సంవత్సరానికి ముందు సర్దుబాటు చేయలేకపోయినా... సదరు నష్టాన్ని సంస్థ ఆదాయ పద్దుకింద సర్దుబాటు చేసేందుకు అనుమతి ఉంటుంది. అయితే, భాగస్వామి అదే సంస్థలో కొనసాగుతారనే షరతు మేరకు, సెక్షన్లు 70, 71, 72, 73, 74, 74ఎ' లకు అనుగుణంగా సర్దుబాటు కోసం నష్టాన్ని మళ్లించవచ్చు. | తొలగింపు |

## IX. ఆదాయపు పన్ను చట్టం, 1961 అధ్యాయం VIA

## తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు

### ప్ర. IX.1: అధ్యాయం VIఏ విషయంలో సరళీకరించనున్న ప్రధాన అంశాలు ఏంటి?

**జవాబు :** ఈ అధ్యాయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు, వివరణలు ప్రధాన విభాగాల్లో విలీనం అవుతున్నాయి. దీని ద్వారా స్పష్టత, సమన్వయం పెరుగుతుంది. సెక్షన్ 80సీ వంటి పెద్ద, సంక్లిష్టమైన విభాగాలు క్రమబద్ధీకణ అవుతున్నాయి. సులువుగా అర్థం చేసుకునేందుకు, అవగాహన కోసం వివరణాత్మక నిబంధనలు షెడ్యూల్15కు మారుతున్నాయి.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80-1A, 80-1B, 80-1AB, 80-1BAలోని నిబంధనలు.. ఈ సెక్షన్ల ప్రకారం ఇప్పటికే మినహాయింపులు పొందేందుకు అర్హత ఉన్న సంస్థలు లేదా ఎంటర్ప్రైజెస్ లేదా ప్రాజెక్టులకు ఇప్పటికీ వర్తిస్తాయి. అవసరమైన పొదుపు, రద్దు నిబంధనలు పొందుపరచటం ద్వారా ఆ ప్రయోజనాలను పొందవచ్చు.

### QIX.2 సెక్షన్ 80Cలో జరగనున్న ప్రధాన మార్పులు ఏమిటి?

**జవాబు :** సెక్షన్ '80C' కింద మినహాయింపు అర్హతగల వివిధ మొత్తాలు లోగడ సెక్షన్ అంతటా విస్తరించి ఉండేవి. అయితే, ఇప్పుడు వాటిని ప్రతిపాదిత షెడ్యూల్ 'XV'లో అర్హతగల పొదుపు సాధనాల సరళీకృత క్రమంలోకి మార్చారు. ఈ సెక్షన్‌లో పన్ను తగ్గింపు పరిమితిని స్పష్టంగా పేర్కొనగా, అర్హతగల తగ్గింపుల క్రమం సులభంగా అర్థమయ్యేలా షెడ్యూల్ తోడ్పడుతుంది. ఇది పన్ను చెల్లింపుదారులు అనుసరించాల్సిన ప్రక్రియను సులువు చేయడంతోపాటు మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా మారుస్తుంది. మెరుగైన లభ్యత, అవగాహన నిమిత్తం తగిన మార్పులు జరిగాయి.

**QIX.3 సెక్షన్ 80G ని మెరుగుపరిచేందుకు తీసుకొచ్చిన మార్పులు?**

**జవాబు :** విరాళాలకు మినహాయింపులు ఇచ్చే సెక్షన్ 80Gలో ఎలాంటి విధానపరమైన మార్పులు చేయకుండా అర్హులైన మినహాయింపుల శాతం-100%, 50% ఆధారంగా స్పష్టంగా విభజన జరిగింది. ఇది పన్ను చెల్లింపుదారులకు సరైన మినహాయింపుల మొత్తాన్ని గుర్తించడం, క్లెయిమ్ చేయడం సులభం చేస్తుంది.

**ప్ర IX.4 సెక్షన్ 80TTA, 80TTBలకు ఎలాంటి మార్పులు జరిగాయి?**

**జవాబు :** గతంలో సెక్షన్ 80TTA, 80TTB ప్రకారం పొదుపు ఖాతాల (సాధారణ ప్రజలకు 80TTA, సీనియర్ సిటిజన్లకు 80TTB) నుంచి వచ్చే వడ్డీపై మినహాయింపులు ఉండేవి. ఈ సెక్షన్లు ఇప్పుడు స్పష్టమైన నిర్వచనాలు ఉన్న సబ్‌సెక్షన్లతో ఉన్న ఒకే ప్రతిపాదిత సెక్షన్‌లో విలీనమయ్యాయి. వివిధ విభాగాలకు చెందిన పన్ను చెల్లింపుదారులకు అర్హత ప్రమాణాలు, మినహాయింపు పరిమితులు ఇప్పుడు స్పష్టంగా ఉన్నాయి. దీనికోసం వివిధ విభాగాలను చూడాల్సిన అవసరం తగ్గిపోతుంది. ఈ మార్పు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు స్పష్టత ఇవ్వటంతో పాటు సులువుగా ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తుంది.

**ప్ర IX.5 సెక్షన్ 80PA లో ఎలాంటి మార్పులు జరిగాయి?**

**జవాబు :** సెక్షన్ 80PA కింద అర్హులైన మదింపుదారుల నిర్వచనాన్ని స్పష్టంగా పొందుపరిచారు. వివిధ అర్హత ప్రమాణాలను పాయింట్ల వారీగా జాబితా చేశారు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులు తప్పుగా అర్థం చేసుకోకుండా తమ అర్హతను సులభంగా నిర్ణయించుకోవచ్చు.

**ప్ర IX.6 సెక్షన్ 80RRBని ఏ విధంగా సరళీకరించారు?**

**జవాబు :** పేటెంట్ల ద్వారా పొందిన రాయల్టీలపై మినహాయింపులు పొందే అర్హత కలిగిన పన్ను చెల్లింపుదారుల నిర్వచనాన్ని స్పష్టం చేశారు. అదనంగా, మినహాయింపు మొత్తం గణనను వివరించడానికి పదజాలాన్ని సవరించారు.

**ప్ర IX.7 ఆదాయపు పన్ను చట్టం 1961- ఆధ్యాయం VIA కింద పన్ను ప్రోత్సాహకాలు కొత్త పన్ను విధానంలో లేవు. ప్రతిపాదిత చట్టంలోనూ ఇదే విధానాన్ని కొనసాగించారా?**

**జవాబు :** గతంలో ఫైనాన్స్ చట్టం 2016లో పేర్కొన్న విధంగా వివిధ ప్రోత్సాహకాలు ఆగిపోయే తేదీకి సంబంధించి అనేక నిబంధనలు ఉన్నాయి. అందువల్ల ఈ మినహాయింపులు ఆ గడువు వరకు అందుబాటులో ఉంటాయి. అయితే పెట్టుబడి ఆధారిత మినహాయింపులకు మాత్రం తొలగించలేదు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025లో 80C, 80CCD, 80DD, 80DDB, 80EEA, 80EB, 80U తదితర సెక్షన్ల కింద మినహాయింపు ఉంటుంది.

**ప్ర IX.8 అంకురాలు లేదా ఐఎఫ్‌ఎస్‌సికి సంబంధించిన నిబంధనలు.. లేదా సెక్షన్ 80జేజేఏఏలో తీసుకొచ్చిన సవరణలు ఏంటి?**

**జవాబు :** కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025లోనూ ఈ నిబంధనలు కొనసాగుతాయి.

# VIII. అడ్వాన్స్ ట్యాక్స్, రీఫండ్, వడ్డీ

## తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు

### ప్ర X.1: ముందస్తు పన్ను సంబంధిత నిబంధనలలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025లో ఏవైనా మార్పులున్నాయా?

**జవాబు :** విధానపరమైన మార్పులేమీ లేవు. అయితే, కింది పద్ధతిలో సులభంగా అర్థమయ్యేలా నిబంధనలు రూపొందించారు:-

**i.** ముందస్తు పన్ను చెల్లింపు సంబంధిత నిబంధనలలో గందరగోళం తొలగింపు దిశగా… మదింపుదారు (అసెసీ) స్వీయ అంచనా మేరకు, మదింపు అధికారి ఆదేశం ప్రకారం చెల్లింపులను రెండు సెక్షన్లుగా విభజించారు.

**ii.** అనవసర అదనపు నిబంధనలు పూర్తిగా తొలగించారు.

**iii.** ముందస్తు పన్ను మొత్తం లెక్కగట్టేందుకు ఒక సూత్రం రూపొందించారు.

### ప్ర X.2 రీఫండ్‌లు, వడ్డీకి సంబంధించిన నిబంధనల్లో ప్రధాన మార్పులు?

**జవాబు :** వివిధ సందర్భాల్లో వడ్డీని లెక్కించడానికి సూత్రాలు ఉన్నాయి. ఉదాహరణకు రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు డిఫాల్ట్‌లకు వడ్డీని లెక్కించడానికి ఈ కింది సూత్రం ఉంది:

I = 1%* A*T

ఇందులో –-

I = చెల్లించాల్సిన వడ్డీ;

A = చెల్లించాల్సిన వడ్డీ పై కట్టాల్సిన పన్ను

T = ప్రారంభ తేదీ తర్వాత వచ్చే తేదీ నుంచి ముగింపు తేదీ ముగిసిన తర్వాత వచ్చే తేదీ మధ్య ఉన్న నెలల సంఖ్య.

**ప్ర X.3 వడ్డీ గణించేందుకు సంబంధించిన నిబంధనలలో ఇతర మార్పులు?**

**జవాబు :** వడ్డీ లెక్కింపు కాలపరిమితి వడ్డీ రేటుపై, కాల పరిమితిపై ఆధారపడి ఉంటుంది. కాలాన్ని లెక్కించేందుకు ప్రారంభ తేదీ, చివరి తేదీ అత్యంత కీలకమైనవి. అవి ఈ కింది విధంగా పట్టిక రూపంలో పొందుపరిచారు:

| క్రమ సంఖ్య | పరిస్థితి | ప్రారంభ తేదీ | చివరి తేదీ | వడ్డీ చెల్లించే పన్ను మొత్తం |
|---|---|---|---|---|
| ఏ | బీ | సీ | డీ | ఈ |

దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు ప్రారంభ తేదీ, చివరి తేదీ వివిధ సందర్భాల్లో వడ్డీ చెల్లించాల్సిన కాలం, వడ్డీ చెల్లించాల్సిన మొత్తం గురించి స్పష్టత ఉంటుంది.

# XI. ప్రత్యేక రేటు సందర్భాల్లో పన్ను లెక్కింపు

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XI.1 నేను ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నాను. కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025లో నేను మళ్లీ దానిని ఎంచుకోవాల్సి ఉంటుందా?**

**జవాబు:** లేదు, పన్ను చెల్లింపుదారుల హక్కులు, విధుల్లో ఎలాంటి మార్పు లేదు. వాస్తవానికి, ఈ మార్పు మరింత సులభంగా ఉండవచ్చని భావిస్తున్నారు.

**ప్ర XI.2 ప్రతిపాదిత చట్టం కోసం, ముఖ్యంగా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవడానికి లేదా మ్యాట్ క్లెయిమ్ చేసుకోవడానికి కొత్త నియమాలు, ఫారాలను సూచిస్తారా ?**

**జవాబు:** ప్రతిపాదిత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. చట్టం అమలులోకి వచ్చిన వెంటనే, పన్ను చెల్లింపుదారులు, సంబంధిత వ్యక్తులందరి సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వాటి అమలు

కోసం పరిపాలనాపరమైన చర్యలు అమలులోకి వస్తాయి. అవసరమైన వివరాలను సకాలంలో తెలియజేస్తారు.

**ప్ర XI.3 ముఖ్యంగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కోసం, ఇటీవలి బడ్జెట్‌లో చేసిన మార్పులను ప్రతిపాదిత చట్టంలో చేర్చారా?**

**జవాబు:** అవును, స్లాబ్ రేట్లలో, సంబంధిత రిబేటుల్లో చేసిన మార్పులు ప్రతిపాదిత బిల్లులో చేర్చారు.

**ప్ర XI.4 ప్రత్యేక సందర్భాల పన్నులకు సంబంధించి వాటి రేట్లు లేదా షరతుల్లో ఏవైనా మార్పులు జరిగాయా?**

**జవాబు:** అటువంటి ప్రత్యేక రేటు నిబంధనల కోసం విధానపరమైన మార్పులేవీ ప్రతిపాదించలేదు. ప్రత్యేక రేటు విధానాలు మునుపటిలాగే కొనసాగనున్నాయి. అయితే, చట్టంలో చేసిన నిర్మాణాత్మక మార్పు కారణంగా అది మరింత సరళంగా ఉండనుంది, ఇది పన్ను చెల్లింపుదారులకు మరింత అనుకూలంగా ఉంటుంది.

**ప్ర 63. దేశీయ పన్ను చెల్లింపుదారుల కోసం ప్రత్యేక రేట్లకు సంబంధించిన నిబంధనల్లో ఏవైనా మార్పులు చేశారా?**

**జవాబు:** విధానపరమైన మార్పులేవీ చేయలేదు. అయితే, కింది విధానం ద్వారా నిబంధనలను సులభతరం చేశారు:

**a)** ఇప్పుడు వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, దేశీయ కంపెనీలు, సహకార సంఘాలు, అర్హులైన ఇతర పన్ను చెల్లింపుదారులకు ప్రత్యేక రేటు వర్తించే పన్నులకు సంబంధించి కొత్త పన్ను విధానం ఒక ప్రత్యేక భాగంగా ఉంటుంది.

**b)** అనవసరమైన నిబంధనలు తొలగించారు.

**c)** బహుళ వివరణలు, నిబంధనలను తొలగించడానికి, అలాగే చట్టం ప్రకారం ప్రత్యేక రేట్లు వర్తించే వివిధ రకాల ఆదాయాలను ఒకేచోట చేర్చడం కోసం పట్టికలను రూపొందించారు.

# XII. డబుల్ టాక్సేషన్ రిలీఫ్ (ద్వంద్వ పన్నుల నుంచి ఉపశమనం

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XII.1. పన్ను ఒప్పందంలో ఉన్న పదాల వివరణకు సంబంధించి ఏదైనా కొత్త నిబంధన ఉందా?**

**జవాబు:** అటువంటి ఒప్పందంలో ఉపయోగించిన పదాలకు సంబంధించి దేశ పన్ను ఒప్పంద స్థితిని మాత్రమే ఈ బిల్లు స్పష్టం చేస్తుంది.. బిల్లులోని ప్రతిపాదిత సెక్షన్ 159(7) ఇప్పుడు ఏం చెబుతోందంటే...:

**i.** ఒప్పందంలో ఏదైనా పదాన్ని ఉపయోగించి, దానిని ఒప్పందం, బిల్లు రెండింటిలోనూ నిర్వచించినట్లయితే, దానికి ఒప్పందంలోని అర్థం వర్తిస్తుంది;

**ii.** ఒప్పందంలో ఏదైనా పదం ఉపయోగించి, దానిని ఒప్పందంలో నిర్వచించకుండా, బిల్లులో మాత్రం నిర్వచిస్తే, ఆ పదానికి బిల్లులో ఇచ్చిన అర్థం లేదా కేంద్ర ప్రభుత్వ వివరణలో దాని కోసం అందించిన అర్థం వర్తిస్తుంది, ఆ అర్థం ఒప్పంద తేదీ నుంచి చెల్లుబాటు అవుతుంది;

**iii.** ఒప్పందంలో ఏదైనా పదం ఉపయోగించి, ఒప్పందంలోగానీ లేదా బిల్లులోగానీ దాని నిర్వచనం పొందుపరచనప్పుడు, దానికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా నోటిఫికేషన్‌లో ఇచ్చిన అర్థం వర్తిస్తుంది, ఆ అర్థం ఒప్పంద తేదీ నుంచి చెల్లుబాటు అవుతుంది;

**iv.** ఒప్పందంలో ఏదైనా పదం ఉపయోగించి, ఒప్పందంలో లేదా బిల్లులో లేదా ఏదైనా నోటిఫికేషన్‌లో దాని నిర్వచనం పొందుపరచనప్పుడు, పన్నులకు సంబంధించిన ఏదైనా కేంద్ర ప్రభుత్వ చట్టంలోని అర్థం లేదా అది లేని సందర్భాల్లో, కేంద్ర ప్రభుత్వం ఏదైనా ఇతర చట్టంలో ఇచ్చిన అర్థం దానికి వర్తిస్తుంది, అటువంటి అర్థం ఒప్పందం తేదీ నుంచి చెల్లుబాటు అవుతుంది.

ఈ వివరణలు వివాదాలను తగ్గిస్తాయి, అలాగే పన్ను ఒప్పంద పరిస్థితిలో ఏదైనా పదానికి సంబంధించిన వివరణను కచ్చితంగా ఎలా అర్థం చేసుకోవాలో సూచిస్తాయి. ఇది దేశ ప్రస్తుత పన్ను ఒప్పంద స్థితిని ప్రతిబింబిస్తుంది, అలాగే దీనికి సంబంధించిన అంతర్జాతీయ పన్ను ఒప్పంద పద్ధతులకు ఇది అనుగుణంగా ఉంటుంది.

# XIII. టన్నేజ్ పన్ను

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XIII. టన్నేజ్ పన్ను పథకానికి సంబంధించి ప్రతిపాదిత చట్టంలో ఏ మార్పులు చేశారు?**

**జవాబు:** టన్నేజ్ పన్ను పథకంలో గణనీయమైన మార్పులేవీ చేయలేదు. అయితే సెక్షన్లను కొద్దిగా అటూ ఇటూ మార్పులు చేసి చదువుకోవడానికి వీలుగా రూపొందించారు. 2025 బడ్జెట్‌లో చేసిన మార్పులను కూడా సముచితంగా పొందుపరిచారు.

# XIV. పన్నుల నిర్వహణ

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XIV.1 ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 132కి సమానమైన ప్రతిపాదిత బిల్లులోని సెక్షన్ 247లో "కాంపిటెంట్ అథారిటీ, "అప్రూవింగ్ అథారిటీ" మొదలైన వాటికి నిర్వచనమిచ్చారు. అలాంటి మార్పును ఎందుకు ప్రతిపాదించారు?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారుల్లో గందరగోళాన్ని నివారించడానికి, అటువంటి అథారిటీల పాత్రలు, విధులను స్పష్టంగా తెలియజేయడానికి ప్రతిపాదిత బిల్లులో "కాంపిటెంట్ అథారిటీ, "అప్రూవింగ్ అథారిటీ" అనే పదాలకు స్పష్టమైన నిర్వచనం ఇచ్చారు.

**ప్ర XIV.2. ప్రతిపాదిత చట్టంలోని సెక్షన్ 261(e) లో 'కంప్యూటర్ సిస్టమ్' కోసం అందించిన నిర్వచనం, సమాచార సాంకేతిక చట్టం-2000లో ఇచ్చిన నిర్వచనానికి ఎందుకు భిన్నంగా ఉంది?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం, సమాచార సాంకేతిక చట్టం రెండూ విభిన్న ప్రయోజనాలకు ఉపయోగించే వేర్వేరు చట్టాలు. ఆదాయపు పన్ను చట్టంలోని కంప్యూటర్ సిస్టమ్ నిర్వచనంలో కంప్యూటర్ నెట్‌వర్క్, కంప్యూటర్ వనరులు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ డేటా నిల్వ పరికరాలు, వర్చువల్ డిజిటల్ స్పేస్ మొదలైనవి భాగంగా ఉన్నాయి.

**ప్ర XIV.3 ఆదాయపు పన్ను చట్టం-1961లో ఆదాయపు పన్ను అధికార వర్గాలకు సంబంధించి అధ్యాయం XIII కింద నాలుగు భాగాలు ఉండగా, ప్రతిపాదిత బిల్లులోని అధ్యాయం XIV కింద 'ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్' అనే శీర్షికతో రెండు భాగాలు మాత్రమే ఉన్నాయి. తేడా ఏమిటి?**

**జవాబు:** ప్రతిపాదిత బిల్లులో, ఆదాయపు పన్ను అథారిటీలు, వాటి అధికార పరిధికి సంబంధించిన భాగం A, Bలను విలీనం చేశారు. అలాగే, అధికారాలకు సంబంధించిన భాగం C, సమాచారాన్ని వెల్లడించడానికి సంబంధించిన భాగం Dలను సైతం ప్రతిపాదిత బిల్లులో విలీనం చేశారు.

## XV. నేరాలు, విచారణ

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XV.1 బిల్లు ప్రకారం ఏదైనా నేరానికి విధించే శిక్షను పెంచారా?**

**జవాబు:** లేదు.

**ప్ర XV.2 బిల్లులోని ఏవైనా నిబంధనలకు సంబంధించి ఏదైనా కొత్త ప్రాసిక్యూషన్ విభాగాన్ని ప్రవేశపెట్టారా?**

**జవాబు:** లేదు.

## XVI. ఇతరాలు

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XVI.1 ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం నాకు రావాల్సిన రిఫండ్ పెండింగ్‌లో ఉంటే, కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత అది నాకు వస్తుందా?**

**జవాబు:** వస్తుంది. పన్ను చెల్లింపుదారుల హక్కులు, విధులన్నింటిలో ఎలాంటి మార్పు చేయలేదు. చట్టప్రకారం పన్ను చెల్లింపుదారునికి రిఫండ్ అందుతుంది.

**ప్ర XVI.2 ఫేస్‌లెస్ అప్రూవల్ లేదా రిజిస్ట్రేషన్ నిబంధనను తొలగించారా?**

**జవాబు:** లేదు.

**ప్ర XVI.3 ప్రతిపాదిత బిల్లు కోసం కొత్త నియమాలు, ఫారాలు సూచించనున్నారా?**

**జవాబు:** ప్రతిపాదిత చట్టాన్ని పార్లమెంటు ముందు ఉంచారు. తదనంతరం, కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025లోని నిబంధనల ప్రకారం, వాటి అమలు కోసం పరిపాలనా చర్యలు అమలులోకి వస్తాయి. అవసరమైన వివరాలను సకాలంలో తెలియజేస్తారు.

**ప్ర XVI.4 రాజ్యాంగ సవరణలు అవసరం లేకుండా ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ నియమాలను రూపొందించడానికి, కాంప్లియెన్స్ చర్యలను ప్రవేశపెట్టడానికి, డిజిటల్ పన్ను పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయడానికి సీబీడీటీకి బిల్లులో అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారా?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 295 ప్రకారం, చట్టం ప్రయోజనాలను నెరవేర్చడం కోసం నియమాలను రూపొందించాల్సిన బాధ్యత సీబీడీటీకి ఇప్పటికే అప్పగించారు. సబ్-సెక్షన్ 1లోని అటువంటి అధికారాల సాధారణ స్థితికి భంగం కలగకుండా, ఆ సెక్షన్‌లోని సబ్-సెక్షన్ 2లో నిర్దిష్ట అంశాలను పేర్కొన్నారు. ఆదాయపు పన్ను బిల్లు, 2025లోని క్లాజ్ 533 ఇప్పటికే సీబీడీటీకి అప్పగించిన ఈ బాధ్యతలను సూచిస్తుంది.

# XVII. మదింపు విధానం

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XVII.1 ఈ అధ్యాయంలో చేసిన మార్పుల్లో ముఖ్యాంశాలు ఏమిటి?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం-1961లో అసెస్‌మెంట్, రీఅసెస్‌మెంట్ మొదలైన వాటికి పరిమితిని సూచించే సెక్షన్ 153, అలాగే ఇతర సవరణలకు సంబంధించిన అదే చట్టంలోని సెక్షన్ 155లను చదవడానికి సులభంగా ఉండేలా పట్టిక రూపంలోకి మార్చారు.

ఫేస్‌లెస్ అసెస్‌మెంట్ విధానాన్ని నిర్దేశించే అదే చట్టంలోని సెక్షన్ 144Bని సరళీకృతం చేసి, బిల్లులో ప్రతిపాదిత సెక్షన్ 273గా తిరిగి రూపొందించారు.

2021 ఏప్రిల్ 1 తర్వాతి సోదాలకు వర్తించని కారణంగా, బిల్లులో 153A నుంచి 153D వరకు సెక్షన్‌లను తొలగించారు.

**ప్ర XVII.2 ఈ అధ్యాయంలో సెక్షన్ల సంఖ్య, పదాల సంఖ్య ఎంతవరకు తగ్గించారు?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం-1961 లోని 33 విభాగాలకు బదులుగా, కొత్త ఆదాయపు పన్ను బిల్లు, 2025 అధ్యాయం XVI లోని భాగం Aలో 24 విభాగాలు మాత్రమే ఉన్నాయి. అలాగే, పదాల సంఖ్యను కూడా 26,651 నుంచి 13,160 పదాలకు తగ్గించారు.

**ప్ర XVII.3 ఈ అధ్యాయంలో ఏవైనా విధానపరమైన మార్పులు చేసి ఉంటే, దయచేసి వాటిని గురించి తెలియజేయండి.**

**జవాబు:** బిల్లులోని ఈ అధ్యాయంలో విధానపరంగా చెప్పుకోదగిన మార్పులు ఏవీ చేయలేదు. అయితే, కొన్ని నిబంధనల్లో స్పష్టతనందించే/విధానపరమైన చిన్నపాటి మార్పులు చేశారు, అవి ఇలా ఉన్నాయి..

**a.** సెక్షన్ 148 కింద నోటీసు జారీ చేసే ఉద్దేశంతో కింది వాటిని ‘సమాచారం’గా చేర్చారు, దీని కోసం సెక్షన్ 148A కింద సూచించిన విధానం అవసరం ఉండదు, -

**i.** అప్రూవింగ్ ప్యానెల్ ఆదేశాలు

**ii.** ఏదైనా అథారిటీ, ట్రైబ్యునల్ లేదా కోర్టు జారీ చేసిన ఉత్తర్వులో భాగంగా ఉన్న ఏదైనా తీర్పు లేదా ఆదేశం.

**b.** వివిధ ఫేస్‌లెస్ పథకాలకు సంబంధించిన నిబంధనలను సెక్షన్ 532 పేరుతో ఒకే ప్రతిపాదిత సెక్షన్‌గా ఏకీకృతం చేశారు, ఇది పన్ను చెల్లింపుదారునితో మధ్యవర్తిత్వాన్ని తొలగించే పథకాలను రూపొందించే అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది.

**c.** సెర్చ్ అసెస్‌మెంట్ ప్రయోజనాల కోసం 'వెల్లడించని ఆదాయం' నిర్వచనంలో వర్చువల్ డిజిటల్ ఆస్తిని చేర్చారు.

# XVIII. ఆదాయపు రిటర్న్

**తరచు అడిగే ప్రశ్నలకు సమాధానాలు**

**ప్ర XVIII.1 ఆదాయపు రిటర్న్ దాఖలు ప్రక్రియను సరళతరం చేసే ప్రయత్నాలు పన్ను చెల్లింపుదారుగా నాకు ఎలా ఉపయోగపడతాయి?**

**జవాబు:** బిల్లులోని **XV** అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించారు. భాగం- A (పాన్‌కు సంబంధించినది), భాగం - B (ఆదాయపు రిటర్న్ దాఖలుకు సంబంధించినది). బిల్లులోని ప్రతిపాదిత సెక్షన్ 263(1) (a) ఆదాయపు రిటర్న్‌లను దాఖలు చేయాల్సిన వివిధ పన్నుచెల్లింపుదారుల కేటగిరీల జాబితా కలిగి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 139 ప్రకారం, ఈ పన్నుచెల్లింపుదారులను అనేక ఉప-విభాగాలుగా విభజించారు. అయితే ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లులో మాత్రం, పన్నుచెల్లింపుదారులందరినీ ఒకే చోట ఏకీకృతం చేయనున్నారు, ప్రతీ కేటగిరీకి చెందిన పన్నుచెల్లింపుదారులు వారి రిటర్న్ దాఖలుకు సంబంధించిన బాధ్యతలను గుర్తించడం, వాటిని పూర్తి చేయడాన్ని ఇది సులభతరం చేస్తుంది.

**ప్ర XVIII 2. మినహాయింపు గల సంస్థలు ఆదాయపు రిటర్న్ దాఖలు చేయాల్సిన అవసరం ఉందా?**

**జవాబు:** అవును, మినహాయింపునకు ముందు మొత్తం ఆదాయం అనేది ఆదాయపు పన్ను సున్నాగా ఉండే స్లాబ్‌లోని గరిష్ఠ మొత్తాన్ని మించినప్పుడు, సదరు మినహాయింపు పొందిన సంస్థలు ఆదాయపు రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

**ప్ర XVIII.3 ఆదాయపు రిటర్న్‌లు దాఖలు చేయుటకు గడువు తేదీలను మార్చారా?**

**జవాబు:** లేదు, ప్రతి కేటగిరీకి చెందిన పన్నుచెల్లింపుదారులు ఆదాయపు రిటర్న్‌లను దాఖలు చేయడం కోసం గల గడువు తేదీల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. సులభంగా అర్థం చేసుకోవడం కోసం వాటిని ఇప్పుడు పట్టిక రూపంలో అందించారు.

**ప్ర XVIII.4 ఆలస్యపు రిటర్న్‌లు, సవరించిన రిటర్న్‌లు, నవీకరించిన రిటర్న్‌లకు సంబంధించిన నిబంధనలు మార్చారా?**

**జవాబు:** లేదు, ఆలస్యపు రిటర్న్‌లు, సవరించిన రిటర్న్‌లు, నవీకరించిన రిటర్న్‌లకు సంబంధించి ఆదాయపు పన్ను చట్టం-1961 (ఆర్థిక చట్టం, 2025 ద్వారా ప్రతిపాదించిన సవరణలతో సహా) లోని నిబంధనలే కొనసాగిస్తున్నారు.

# XIX. మూలం వద్ద పన్ను తగ్గింపు, వసూలు

## తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు

**ప్ర XIX.1. టీడీఎస్/టీసీఎస్ నిబంధనల సరళీకరణలోని ముఖ్యాంశాలు ఏమిటి?**

**జవాబు:** ప్రస్తుత చట్టంలో 43 సెక్షన్లు ఉన్నాయి. టీడీఎస్ వర్తించే మొత్తాలకు సంబంధించిన వివరాలను ఇవి తెలియజెబుతాయి. అయితే నిర్దిష్ట నిర్ణీత మొత్తాలకు అనుగుణంగా పన్ను చెల్లించే వ్యక్తి/వసూలు చేసే సంస్థ స్థాయిని బట్టి.. మూలం వద్ద ఎంత పన్ను వసూలు చేయాలో/ఎంత కట్టాల్సి ఉంటుందో ఈ సెక్షన్లు సూచిస్తాయి.

ప్రతిపాదిత బిల్లులో, ఈ సెక్షన్లన్నింటినీ ఒకే విభాగంగా విలీనం చేశారు. చెల్లింపుదారుల్లో నివాసితులు, ప్రవాసులు, ఇతరులు అనే మూడు విస్తృత కేటగిరీలకు వర్తించే 3 పట్టికలు ప్రతిపాదిత బిల్లులోని సెక్షన్ 393లో పొందుపరిచారు. ప్రతి కేటగిరీ కోసం సంబంధిత పట్టిక వరుసగా ఆదాయపు లేదా మొత్తపు స్వభావాన్ని, ఆర్థిక పరిమితిని, చెల్లింపుదారు/వ్యక్తిని అలాగే వర్తించే టీడీఎస్ రేటును నిర్దేశిస్తుంది.

నివాసితులైన చెల్లింపుదారుల పట్టికలో, కమిషన్, అద్దె, వడ్డీ, క్యాపిటల్ మార్కెట్ నుంచి ఆదాయం మొదలైన ఒకేరకమైన మొత్తాలన్నీ కలిపి ఉంచారు. ఇంకా, టీడీఎస్ తీసేయాల్సిన అవసరం లేని సందర్భాలు/షరతులను సూచిస్తూ ఒక ప్రత్యేక పట్టికను సైతం అందించారు.

అదేవిధంగా, టీసీఎస్‌కి సంబంధించిన నిబంధనలను విలీనం చేసి ఒకే విభాగంలో ఉంచారు. ప్రతిపాదిత బిల్లులోని సెక్షన్ 394లో రాబడుల స్వభావం, ఆర్థిక పరిమితి, వసూలుదారు, టీసీఎస్ రేటును సూచించే ఒక పట్టిక ఉంది. ఈ విభాగం టీసీఎస్ వసూలు చేయకూడని సందర్భాల కోసం షరతులను కూడా నిర్దేశిస్తుంది.

ఇంకా, ప్రస్తుత చట్టంలోని అధ్యాయాల్లోని కింది అంశాలకు సంబంధించిన నిబంధనలను విలీనం చేసి, ప్రతిపాదిత బిల్లులో స్వతంత్ర విభాగాలుగా ఉంచారు,

**a.** లోయర్ డిడక్షన్/కలెక్షన్ సర్టిఫికెట్లు సహా సర్టిఫికెట్లు

**b.** కాంప్లయెన్స్, రిపోర్టింగ్ (స్టేట్‌మెంట్ల దాఖలు మొదలైనవి)

**c.** పన్ను మొత్తాన్ని తీసేయడం (డిడక్షన్) లో లేదా వసూలు చేయడంలో అలాగే తీసివేసిన లేదా వసూలు చేసిన పన్ను మొత్తాలను చెల్లించడంలో విఫలమవడం ద్వారా కలిగే పరిణామాలు

**d.** స్టేట్‌మెంట్ల ప్రాసెసింగ్

**ప్ర XIX.2. సెక్షన్ల సంఖ్య, పదాల సంఖ్యను ఎంతగా తగ్గించారు?**

**జవాబు:** టీడీఎస్/టీసీఎస్‌కు సంబంధించిన నిబంధనలు ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం-1961 లోని 69 సెక్షన్‌లలో ఉండగా, ప్రతిపాదిత బిల్లులో కేవలం 13 సెక్షన్‌లకు పరిమితం చేశారు.

ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం-1961లో 27,452 పదాలు ఉండగా, ప్రతిపాదిత బిల్లులోని XIX అధ్యాయంలోని సంబంధిత భాగాల్లో 14,675 పదాలు మాత్రమే ఉన్నాయి.

**ప్ర XIX.3 ప్రతిపాదిత బిల్లులో టీడీఎస్/టీసీఎస్ కోసం ఎన్ని రేట్లు సూచించారు?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం, 1961 (ఆర్థిక బిల్లు, 2025 వరకు సవరించడం)లో ఉన్న టీడీఎస్/టీసీఎస్ రేట్లు అలాగే పరిమితులను ఎలాంటి మార్పు లేకుండా కొనసాగించనున్నారు.